KR TV

మన క్రాంతి

ఇది వాస్తవ పత్రిక...




Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి : 01 సంచిక :59 | బుధవారం , 29 జనవరి 2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు : 8 వెల: 3 రూ/-

## ఫిబ్రవరిలో మోదీ అమెరికా పర్యటన..

### వైట్‌హౌస్‌లో కలుస్తానన్న డొనాల్డ్ ట్రంప్!



అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ ఇటీవలె బాధ్యతలు చేపట్టారు. అయితే బాధ్యతలు చేపట్టిన క్షణం నుంచే సంచలన నిర్ణయాలు, ఉత్తర్వులపై సంతకాలు చేస్తున్న ట్రంప్.. ప్రపంచ దేశాల చూపును తనవైపు తిప్పుకుంటున్నారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, వివిధ దేశాల నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై పన్నుల పెంపు, పలు దేశాలను అమెరికాలో కలుపుకుంటామని హెచ్చరికలు, అమెరికాలోని అక్రమ వలసదారుల అరెస్ట్, వలసదారులకు అమెరికా పౌరసత్వం కల్పించే అంశాలపై సంచలన నిర్ణయాలు తీసుకుంటూ ప్రపంచవ్యాప్తంగా టాప్ హెడ్‌లైన్స్‌లో నిలుస్తున్నారు. ఈ క్రమంలోనే అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత.. మొట్టమొదటిసారి డొనాల్డ్ ట్రంప్‌తో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.. సోమవారం ఫోన్ కాల్ సంభాషణ జరిపారు.

## కుంభమేళాపై మల్లికార్జున్ ఖర్గే వివాదాస్పద వ్యాఖ్యలు..

### సారీ చెప్పినా కోర్టులో ఫిర్యాదు!



2లో

కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే సోమవారం రోజు.. మహా కుంభమేళాపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన విషయం అందరికీ తెలిసిందే. ముఖ్యంగా గంగలో మునిగినంత మాత్రానా పేదరికం తొలగిపోతుందా, తినేందుకు భోజనం దొరుకుతుందా అంటూ వ్యాఖ్యానించారు. ఈయన చేసిన కామెంట్లపై ఇప్పటికే బీజేపీ నేతలంతా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తుండగా.. తాజాగా ఓ న్యాయవాది కోర్టులో ఫిర్యాదు చేశారు. బిహార్‌లోని ముజఫర్‌పూర్ కోర్టుకు వెళ్లి.. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే హిందువులపై మనోభావాలను దెబ్బతీశారంటూ ఫిర్యాదులో వివరించారు. ఆ పూర్తి వివరాలు మీకోసం.

కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తన కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం రోజు కుంభమేళాకు వెళ్లారు. అక్కడే త్రివేణి సంగమంలో పుణ్య స్నానం ఆచరించారు. దీనిపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే స్పందించారు. గంగానదిలో స్నానం చేయడం వల్ల పేదరికం పోతుందా అని ప్రశ్నించారు.

## ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక ఎలా సరఫరా చేయాలి..?

### అధ్యయనానికి సీఎం రేవంత్ ఆదేశం..!



హైదరాబాద్,28జనవరి(క్రాంతిన్యూస్): ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుకను ఎలా సరఫరా చేయాలన్న అంశంపై అధ్యయనం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. అధ్యయన కమిటీ సభ్యులుగా రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు, గనుల శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్ శ్రీధర్, ఫ్లాగ్‌షిప్ ప్రోగ్రామ్స్ కమిషనర్ శశాంక, టీజీ ఎండీసీ మేనేజింగ్ డైరెక్టర్ సుశీల్ కుమార్‌ను నియమించారు. కమిటీ వారంలోగా అధ్యయనం పూర్తి చేసి సమగ్ర విధి విధానాలతో నివేదిక రూపొందించాలని సీఎం ఆదేశించారు.

2లో

## ఒళ్లు గగుర్పొడిచేలా, 8 గంటల పాటు..

-సీన్ టూ సీన్.. మీర్‌పేట్ మాధవి హత్యపై

-సీపీ చెప్పిన షాకింగ్ నిజాలు

హైదరాబాద్ 28 జనవరి ( క్రాంతి న్యూస్ ): తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన మీర్‌పేట మాధవి హత్య కేసులో గురుమూర్తి ఎంత తెలివిగా మిస్ లీడ్ చేసినా.. మొత్తానికి పోలీసులు అసలు ముచ్చట తెలుసుకున్నారు. సైటిఫిక్ ఎవిడెన్స్ కనిపెట్టి.. గురుమూర్తిని అరెస్టు చేశారు. సీన్ రికన్‌స్ట్రక్షన్ చేసిన అనంతరం.. మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా.. మాధవిని గురుమూర్తి ఎంత క్రూరంగా హత్య చేశాడు.. ఒళ్లు గగుర్పొడిచే రీతిలో మృతదేహాన్ని ఎలా మాయం చేశాడన్న విషయాల గురించి రాచకొండ సీపీ సుధీర్ బాబు సీన్ టూ సీన్ మీడియాకు వివరించారు.



## ఏపీ సీఎం చంద్రబాబుకు కేటీఆర్ థ్యాంక్స్..



2లో

## రైతు భరోసా చిల్లర పంచాయితీనా ముఖ్యమంత్రి గారు..?

### సూటిగా ప్రశ్నించిన హరీశ్‌రావు

హైదరాబాద్,28 జనవరి ( క్రాంతి న్యూస్ ): : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రెస్‌మీట్ ఎలా ఉందంటే.. పెట్టుబడుల కట్టు కథను నమ్మించేందుకు శత విధాలా ప్రయత్నించి అట్టర్ ఫ్లాప్ అయినట్లు ఉందని మాజీ మంత్రి, సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. మీ ప్రెస్ రిలీజులు, మీ మీడియా కవరేజులు, మీ ఈనో స్టోరీలు ఎవరూ నమ్మడం లేదని చివరకు ప్రెస్‌మీట్ పెట్టావు అని రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు నిప్పులు చెరిగారు.

ఎప్పుడో అయిపోయిన దావోస్‌కు ఇప్పుడు ఎందుకు ఈ దావతు. దావోస్‌లో జరిగే ఎంవోయూలు అన్నీ కూడా ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంట్రెస్ట్ మాత్రమే, ఎవరైనా ఓపెన్ టెండర్‌లో రావాల్సిందే..



2లో

అని ఆర్థిక మంత్రి భట్టి గారు అంటే, మీరేమో లక్షా 82 వేల కోట్ల పెట్టుబడులు తెచ్చినట్లు గప్పాలు చెబుతున్నారు. భట్టి గారు చెప్పింది నిజమా? మీ మాటలు నిజమా? రేవంత్ రెడ్డి గారూ.. అని హరీశ్‌రావు సూటిగా ప్రశ్నించారు.




## బుద్ధిలేని అధ్యక్షుడు వచ్చాడని ప్రజలు నవ్వుతున్నారు..

### కుంభమేళాలో రాజాసింగ్ కామెంట్స్

యూపీలోని ప్రయాగ్ రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాకు విశేష స్పందన వస్తోంది. దేశవ్యాప్తంగా ఉన్న భక్తులే కాదు.. ప్రపంచ నలుమూలల నుంచి కుంభమేళాలో పుణ్యస్నానం ఆచరించేందుకు తరలివస్తున్నారు. అఘోరాలు, స్వామిజీలతో పాటు కోట్లలో సాధారణ ప్రజలు కుంభమేళాకు వస్తున్నారు. ఈ క్రమంలోనే.. పలువురు సినీ, రాజకీయ, క్రీడా ప్రముఖులు కూడా కుంభమేళాలో పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. ఇందులో భాగంగానే.. మంగళవారం గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ కూడా కుంభమేళాలలో పాల్గొన్నారు. త్రివేణి సంగమంలో పుణ్యస్నానం ఆచరించారు.

2లో


## అన్న క్యాంటీన్‌లో వారికి నో ఎంట్రీ




2లో

## లొల్లాయి మల్లి బెదిరింపు చర్యలు

- పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలిచి అరాచకం
- నిరుద్యోగులకు అండగా ఉండాల్సింది పోయి పార్టీ పెద్దలకు ఊడిగం
- అశోక్ నగర్ లో నిరుద్యోగుల దగ్గరకు పోకుండా డబ్బుల కోసం పడిగాపులు
- ఒక ఎమ్మెల్సీగా ఉండి నడిరోడ్డు మీద ఒకరోజు మొత్తం అక్కడే
- అసలు ఏం జరుగుతుంది



క్రాంతి దినపత్రిక స్పెషల్ స్టోరీ

చింతపండు నవీన్ కుమార్ అలియాస్ తీన్మార్ మల్లన్న అలియాస్ లొల్లయిమల్లి గతంలో అందరూ నమ్మకంగా నమ్మి ఇతడు చెప్పిన మాటలు విని యావత్ తెలంగాణ ప్రజలు వేసిన డబ్బులతో ఈరోజు కోటను నిర్మించి తెలంగాణ ప్రజలకు అండగా ఉండాల్సింది పోయి అవసరాల కోసం పదవుల కోసం నమ్మిన ప్రజలను నట్టేట ముంచిన మహాగనుడు

తాజాగా వెలుగులోకి వచ్చినటువంటి ఒక అంశాన్ని క్రాంతి దినపత్రిక మీ దృష్టికి తీసుకొస్తుంది అశోక్ నగర్ పరిధిలో ఒక చర్చ్ కి సంబంధించిన ఓ పెద్ద మొత్తం లావాదేవీలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వారితోపాటు చేతులు కలిపి వారికి అండగా నిలుస్తూ లొల్లాయి మల్లి అఘాయిత్యం

ఏ పట్టభద్రులు నిరుద్యోగులు విద్యార్థులు ఓట్లు వేసి చట్టసభకు పంపారు అదే విద్యార్థులు ఉండే జాగాలో లొల్లాయి మల్లి సెటిల్మెంట్లు

ఎన్నో క్రిమినల్ కేసులు ఉన్నా ఒక రౌడీషీటర్ ను అడ్డుపెట్టుకొని లొల్లయి మల్లి డబ్బుల కోసం వెళ్లి అక్కడే దొరికిపోయాడు దాదాపు ఒకరోజు మొత్తం ప్రజాప్రతినిధిగా ఉన్నటువంటి వ్యక్తి అలా డబ్బుల కోసం రోడ్డుమీద నిలుచుకోవడం చుట్టూ ఉన్న ప్రజలను ఆశ్చర్యపరిచింది దాదాపు 150 కోట్ల ఈ లావాదేవీలలో చేతులు తడుపుకునేందుకు ఎదురుచూపులు.

## ర్యాష్ డ్రైవింగ్‌తో ఇద్దరు యువకులకు గాయాలు

2లో

## పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి కరీంనగర్ జేఏసీ ఉద్యోగుల స్ట్రాంగ్ వార్నింగ్



2లో

కరీంనగర్28జనవరి(క్రాంతిన్యూస్) కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిపై ఇటీవల రాష్ట్ర మంత్రి పొంగులేటి చేసిన వ్యాఖ్యలపై కరీంనగర్ ఎంప్లాయీస్ జేఏసీ మండిపడింది. మా ఐఏఎస్‌లను అలాగే అధికారులను, ఉద్యోగులను ఎవరైనా పరుష పదజాలంతో మాట్లాడినా లేదా అవమాన పరిచిన వారికి తగిన బుద్ధి చెబుతామని జేఏసీ హెచ్చరించింది. ఇటీవల కలెక్టర్ పమేలా సత్పతి విషయంలో మంత్రి పొంగులేటి మాట్లాడిన తీరును నిరసిస్తూ.. కరీంనగర్ జిల్లా ఉద్యోగ సంఘాలు కరీంనగర్‌లోని టీఎన్జీవో భవన్‌లో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి తీరుపై ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి విరుచుకుపడ్డారు. ఇటువంటి సంఘటనలు పునరావృతమైతే జరగబోయే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

మీ స్వార్థ రాజకీయ క్రీడలకు ప్రభుత్వ ఉద్యోగులను బలి చేయొద్దని దారం శ్రీనివాస్ రెడ్డి కోరారు. ఎక్కడ నలుగురు ప్రభుత్వ ఉద్యోగులు ప్రజాస్వామ్యకవాదులు, మేధావులు, ప్రొఫెసర్లు గుమిగూడిన.. అయ్యో మా జిల్లా కలెక్టర్ చేసిన తప్పేంటి ..? అని గుసగుసలాడుతూ రోదిస్తున్నారని తెలిపారు.

## నేటిమాట

పిరికి మాటలు మాట్లాడకండి, వినకండి.
అవి మీ జీవిత గమనానికి ఆటంకమవుతాయి.
ఎదుటివారికి పిరికితనం నూరిపోస్తే..
మీరు పిరికివారవుతారు.



- నేతాజీ సుభాష్ చంద్రబోస్

KR TV మన క్రాంతి ఇది వాస్తవ పత్రిక...



## ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక ఎలా సరఫరా చేయాలి..? అధ్యయనానికి సీఎం రేవంత్ ఆదేశం..!

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్,28 జనవరి ( క్రాంతి న్యూస్ ): ఇందిరమ్మ ఇండ్ల ఇసుక సరఫరా, గనులశాఖపై సచివాలయంలో సీఎం మంగళవారం సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో పెద్ద సంఖ్యలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ప్రారంభించనున్న నేపథ్యంలో లబ్ధిదారులకు ఇసుక ఏ విధంగా సరఫరా చేయాలనే దానిపై సమగ్రంగా అధ్యయనం చేయాలని చెప్పారు.రాష్ట్రంలో యేటా నిర్మాణాలు పెరుగుతున్నా ఇసుక నుంచి ప్రభుత్వానికి ఆదాయం ఆశించినంత రావడం లేదని, అదే సమయంలో వినియోగదారులు ఎక్కువ ధరకే ఇసుక కొనుగోలు చేయాల్సి వస్తుందని తెలిపారు. వినియోగదారులకు తక్కువ ధరకే ఇసుక దక్కేలా చూడాలని, అదే సమయంలో ప్రభుత్వానికి ఆదాయం పెరిగేలా చూడాలని చెప్పారు. ఇసుక మాఫియాను అరికట్టేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మేజర్, మైనర్ ఖనిజాల గనులకు వేసిన జరిమానాలు వసూళ్లు కాకపోవడంపైనా అధికారులను ప్రశ్నించారు. మేజర్, మైనర్ ఖనిజ విధానంపై సమగ్రంగా అధ్యయనం చేయాలని.. రెండువారాల్లో నివేదిక ఇవ్వాలని కమిటీని ఆదేశించారు. సమావేశంలో సీఎస్ శాంతికుమారి తదితరులు పాల్గొన్నారు.

## పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి కరీంనగర్ జేఏసీ ఉద్యోగుల స్ట్రాంగ్ వార్నింగ్

మొదటి పేజీ తరువాయి



కరీంనగర్ 28 జనవరి (క్రాంతిన్యూస్ ): ఆయన మాటలు కరీంనగర్ జిల్లా ఉద్యోగులందరినీ బాధించిందని, ప్రతి ఉద్యోగి కన్నీరు పెడుతున్నారని తెలిపారు.రాష్ట్రంలో ఐఏఎస్‌లను, అధికారులను, ఉద్యోగులను ఎవరైనా పరుష పదజాలంతో మాట్లాడినా.. అవమాన పరిచిన వారికి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఉద్యోగులపై సహనాన్ని కోల్పోయి పరుష పదజాలంతో విరుచుకుపడటం పదవిలోఉన్న వారికి తగదని అన్నారు.ఒక జిల్లా కలెక్టర్‌పైనే ఈ విధంగా మాట్లాడితే.. ఇక మా సామాన్య ఉద్యోగులకు భద్రత ఎక్కడ ఉంటుందన్న భయంతో ఉన్నారని శ్రీనివాస్ రెడ్డి ఆ ప్రకటనలో తెలిపారు. కలెక్టర్ మనస్సు చివుక్కుమనే విధంగా కళ్లలో కన్నీరు పెట్టించిన ఎవరికైనా, మా ఉద్యోగుల శాపం తగులుతుందని పేర్కొన్నారు. మా సహనాన్ని పరీక్షించవద్దని.. మేం తలుచుకుంటే ప్రజలతో మమేకమై ఏ ప్రజాప్రతినిధి ఏమి చేస్తున్నాడో సవివరంగా ప్రజలకు వివరించే సత్తా మా ఉద్యోగులకు మాత్రమే ఉందన్న విషయాన్ని గుర్తుకు పెట్టుకోవాలని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ పై మాట్లాడిన మాటలు విత్ డ్రా చేసుకోవాలని లేని పక్షంలో భవిష్యత్తులో మా మద్దతు మీకు ఉండదంటూ మంత్రిని ఉద్దేశించి వార్నింగ్ ఇచ్చారు.ప్రజాసేవే పరమావధిగా భావించి రాత్రింబవళ్లు కష్టపడుతున్న మా ఉద్యోగులపై పదిమందిలో అవమానపరిచే విధంగా మాట్లాడితే ప్రభుత్వ ఉద్యోగులుగా, సంఘ నాయకులుగా తగిన బుద్ధి చెప్పే రోజులను తీసుకు వస్తామని శ్రీనివాస్ రెడ్డి ఆ ప్రకటనలో హెచ్చరించారు. ఎన్నో సందర్భాలలో చరిత్ర తిరగరాసిన రోజులు ఉన్నాయని, ఎప్పుడు ఎక్కడ వాత పెట్టాలో ప్రభుత్వ ఉద్యోగులకు తెలిసినంతగా ఎవ్వరికీ తెలవదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగులుగా మేము ప్రజలకు జీతగాళ్లమని, ప్రజలకు జవాబుదారీగా పనిచేస్తామని.. మీ రాజకీయ క్రీడ కోసం మా ఉద్యోగులను బలి చేయొద్దని కోరారు. మీ రాజకీయాల్లో ఉద్యోగులను లాగొద్దని సూచించారు.

## అన్న క్యాంటీన్‌లో వారికి నో ఎంట్రీ

అమరావతి,28జనవరి(క్రాంతి న్యూస్):కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన అన్న క్యాంటీన్లలో కొత్త చిక్కు ఎదురవుతోంది.చేతిలో 5 రూపాయలు ఉంటే చాలు. కడుపునిండా భోజనం చేయవచ్చు. పెద్ద పెద్ద హోటల్లో అందించేంత మెనూతో పరిశుభ్రతతో భోజనం వడ్డిస్తారు. కార్మికులు, కూలీలు, ఆటో డ్రైవర్లు, వీధుల్లో షాపులు నడిపేవారు ఇలా ఎంతో మందికి అన్నా క్యాంటిన్లు ఆకలి తీర్చుతున్నాయి. కేవలం 5 రూపాయలకే రుచికరమైన భోజనం దొరకుతుండటంతో పెద్ద సంఖ్యలో పేదలు భోజనం చేసేందుకు అన్నా క్యాంటిన్ కు బారులు తీరుతున్నారు.ఇక్కడ భోజనం చేయడానికి అర్హత అక్కర్లేదు. రేషన్ కార్డు చూపించక్కర్లేదు. కడుపులో ఆకలి, చేతిలో 5 రూపాయలు ఉంటే చాలు.. అన్న క్యాంటీన్లోకి అడుగుపెట్టొచ్చు.5 రూపాయలకే పరిశుభ్రమైన ఆహారం దొరుకుతూ ఉండటంతో పెద్ద సంఖ్యలో పేదలు వీటిని ఉపయోగించుకున్నారు. రూ.5కే భోజనం పెడుతుండటంతో కొంతమంది తాగుబోతులు కూడా ఇక్కడకు వచ్చి తోటివారితో, సిబ్బందితో గొడవలకు దిగుతున్నారు. ఈ క్రమంలో ఒంగోలులోని అన్న క్యాంటీన్ నిర్వాహకులు కీలక నిర్ణయం తీసుకున్నారు.

మద్యం తాగిన వారికి నో ఎంట్రీ అంటూ బోర్డులు కూడా ఏర్పాటు చేశారు.అందులో ఏం రాసారంటే మద్యం తాగి వస్తే ముద్ద కూడా పెట్టము..అని ఖరాఖండిగా చెప్పారు. ఎందుకంటే ఈ మధ్య కాలంలో కొంతమంది ఫుల్లుగా మద్యం తాగేసి అన్నా క్యాంటీన్లకు వస్తున్నారు. అక్కడ గొడవలకు దిగుతుండటం..నానా రచ్చ చేస్తుండటంతో ఈ విధంగా బోర్డులు పెట్టాల్సి వచ్చిందని నిర్వాహకులు తెలిపారు.మద్యం తాగడానికి సరిపడా డబ్బులు ఉన్న వాళ్ళు హోటల్‌కే వెళ్ళి తినాలని, పేదల కోసం 5 రూపాయలకే అన్నం పెడుతుంటే దీన్ని కూడా దుర్వినియోగం చేయడం మంచి పద్ధతి కాదని నిర్వాహకులు చెబుతున్నారు.

## కుంభమేళాపై మల్లికార్జున్ ఖర్గే వివాదాస్పద వ్యాఖ్యలు..

### సారీ చెప్పినా కోర్టులో ఫిర్యాదు!



మొదటి పేజీ తరువాయి

కనీసం ఎవరికైనా పట్టెడు మెతుకులు దొరుకుతాయా అంటూ అడిగారు. అంతటితో ఆగకుండా బీజేపీ నేతలు కెమెరాల ముందు స్నానం చేసేందుకు పోటీ దుతున్నారని ఆరోపించారు. మోవ్‌లో జరిగిన "జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్" ర్యాలీలో ఈ వ్యాఖ్యలు చేశారు.

అయితే తాను ఎవరి విశ్వాసాలను ప్రశ్నించడం లేదని.. కానీ ఈ వ్యాఖ్యల వల్ల ఎవరైనా బాధ పడితే క్షమించాలని కోరారు. అలాగే పిల్లలు ఆకలితో చనిపోతున్నారని, కొందరైతే బడికి కూడా వెళ్లలేకపోతున్నారని.. కార్మికులకు జీతాలు కూడా సరిగ్గా అందడం లేదని చెప్పుకొచ్చారు. బీజేపీ నేతలు వేలాది రూపాయలు ఖర్చు చేసి గంగా నదిలో స్నానం చేసేందుకు పోటీ పడడం తనకు ఏమాత్రం నచ్చలేదని వివరించారు. తమకు కూడా దేవుడిపై నమ్మకం ఉందని.. రోజూ ఇంట్లోనే ప్రార్థన చేస్కుంటే తమకేమీ అభ్యంతరం లేదంటూ వెల్లడించారు. కానీ మతం పేరుతో పేదలను దోపిడీ చేయడం పట్ల తమకు అభ్యంతరం ఉందిని.. దానికి వ్యతిరేకంగా ప్రజలంతా పోరాడాలని సూచించారు.

దీనిపై బీజేపీ నేతలంతా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. హిందువుల మనోభావాలు దెబ్బతీసిన ఖర్గే వెంటనే క్షమాపణలు చెప్పాలంటూ డిమాండ్ చేస్తున్నారు. అయితే తాజాగా బిహార్‌కు చెందిన న్యాయవాది సుధీర్ ఓజా ముజఫర్‌పూర్ కోర్టులో మల్లికార్జున్ ఖర్గేపై ఫిర్యాదు చేశారు. ఏఐసీసీ అధ్యక్షుడు హిందువుల మనోభావాలను కావాలనే దెబ్బ తీశారంటూ ఆరోపించారు. రాజకీయ లబ్ధి కోసం సనాతన ధర్మాన్ని కాలరాసే ప్రయత్నం చేశారని తన ఫిర్యాదులో పేర్కొన్నారు. అయితే దీన్ని గమనించిన న్యాయస్థానం.. ఫిబ్రవరి 3వ తేదీన విచారించేందుకు నిర్ణయం తీసుకుంది. చూడాలి మరి ఏం జరగనుంది అనేది.

## ఏపీ సీఎం చంద్రబాబుకు కేటీఆర్ థ్యాంక్స్..

### అలాగే ఓ చిన్న రిక్వెస్ట్, ఏంటంటే..?



హైదరాబాద్ 28 జనవరి ( క్రాంతి న్యూస్ ): ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. అదే సమయంలో చిన్న రిక్వెస్ట్ చేస్తూ ట్వీట్ చేశారు. చంద్రబాబు ఓ మీటింగ్‌లో మాట్లాడుతున్న వీడియో క్లిప్‌ను కేటీఆర్ ట్విట్టర్‌లో షేర్ చేశారు. అందులో చంద్రబాబు తెలంగాణ తలసరి ఆదాయంపై కామెంట్స్ చేశారు. ప్రభుత్వ పాలసీ కారణంగా తెలంగాణ తలసరి ఆదాయంలో టాప్‌లో ఉందని అన్నారు. 'ఈ రోజు తెలంగాణ రాష్ట్రానికి హయ్యెస్ట్ ఫర్ క్యాపిటా ఇన్‌కం ఉంది. దానికి కారణం ప్రభుత్వం తీసుకున్న పాలసీలు' అని చెప్పుకొచ్చారు.


ఆ వీడియో క్లిప్ ట్విట్టర్ ఎక్స్‌లో పోస్టు చేసిన కేటీఆర్.. గత దశాబ్ద కాలంగా తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన ప్రగతిశీల విధానాల వల్ల భారతదేశంలోనే అత్యధిక తలసరి ఆదాయం కలిగిన రాష్ట్రంగా తెలంగాణ అవతరించిందని ఏపీ సీఎం చంద్రబాబు అనేక సందర్భాల్లో ముక్తసరిగా అంగీకరించారని అన్నారు. ఈ వాస్తవాన్ని జీర్ణించుకోలేక పోతున్న మీ శిష్యుడికి అవగాహన కల్పించాలంటూ సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యనించారు. CBN గారూ ధన్యవాదాలు. దయచేసి ఈ వాస్తవాన్ని జీర్ణించుకోలేని మీ అస్థిరమైన పూర్వ శిష్యుడికి అవగాహన కల్పించండి.' అని రాసుకొచ్చారు.

కాగా, ఇటీవల పలు సందర్భాల్లో తెలంగాణ, హైదరాబాద్ సిటీపై చంద్రబాబు నాయుడు ప్రశంసలు కురిపించిన సంగతి తెలిసిందే. పలు వేదికల్లో తెలంగాణ ఆర్థిక స్థితిని కొనియాడారు. ఇక తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలను బీఆర్ఎస్ నేతలు ఎప్పటికప్పుడు ఎండగడుతూనే ఉన్నారు. గత పదేళ్లలో తాము తీసుకున్న నిర్ణయాల కారణంగానే తెలంగాణ అభివృద్ధి చెందిందని చెబుతున్నారు. కేసీఆర్ దూరదృష్టితో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లోనూ అగ్రగామిగా నిలిపారని సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తోందని మండిపడుతున్నారు.

సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే కేటీఆర్, హరీష్, ఇతర బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ ప్రభుత్వానికి, నాయకులకు చురకలు అంటిస్తుంటారు. ఈ క్రమంలోనే గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న సరైన నిర్ణయాలు, ప్రభుత్వ పాలసీల కారణంగా దేశంలోనే ఎక్కువ తలసరి ఆదాయం కలిగిన రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని చెబుతున్నారు.

## ఫిబ్రవరిలో మోదీ అమెరికా పర్యటన..

### వైట్‌హౌస్‌లో కలుస్తానన్న డొనాల్డ్ ట్రంప్!



మొదటి పేజీ తరువాయి

ఈ క్రమంలోనే తాజాగా డొనాల్డ్ ట్రంప్ కీలక విషయం బయటపెట్టారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ ఫిబ్రవరిలో వైట్‌హౌస్‌కు వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. దీంతో త్వరలోనే ప్రధాని మోదీ అమెరికాలో పర్యటించనున్నట్లు తెలుస్తోంది. ఫిబ్రవరిలో తాను మోదీతో సమావేశమయ్యే అవకాశం ఉందని తాజాగా ట్రంప్ వెల్లడించారు. సోమవారం నరేంద్ర మోదీతో చాలా సేపు మాట్లాడినట్లు తెలిపారు. భారత్‌తో అమెరికాకు మంచి అనుబంధం ఉందని.. వచ్చే నెలలో భారత ప్రధాని వైట్‌హౌస్‌కు రావొచ్చు అని చెప్పారు.

ఈ సందర్భంగానే అమెరికాలో ఉంటున్న అక్రమ వలసదారుల అంశంపైనా ప్రధాని మోదీతో తాను చర్చించినట్లు ట్రంప్ మీడియా సమావేశంలో వెల్లడించారు. అక్రమ వలసదారులుగా వచ్చిన భారతీయులను చట్టబద్ధంగా స్వదేశానికి రప్పించే విషయంలో భారత్ సరైన నిర్ణయం తీసుకుంటుందని తాను నమ్ముతున్నట్లు ట్రంప్ తెలిపారు. గతంలో అమెరికా అధ్యక్షుడిగా పనిచేసిన డొనాల్డ్ ట్రంప్.. తన చివరి పర్యటనగా భారత్‌కు రావడం గమనార్హం. 2020లో గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో పర్యటించిన డొనాల్డ్ ట్రంప్.. ప్రధాని మోదీతో కలిసి భారీ బహిరంగ సభలో పాల్గొన్నారు. అంతకుముందు 2019 సెప్టెంబరులో హ్యూస్టన్‌లో నిర్వహించిన ర్యాలీలో మోదీ–ట్రంప్ ప్రసంగాలు చేశారు.

ఈనెల 20వ తేదీన అమెరికా 47వ అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ రెండోసారి బాధ్యతలు చేపట్టారు. ఆ తర్వాత వారం రోజులకు.. ట్రంప్‌తో మోదీ సోమవారం ఫోన్‌లో మాట్లాడారు. భారత్–అమెరికా దేశాల మధ్య ఇప్పటివరకు ఉన్న సంబంధాలను మరింత బలోపేతం చేయాలని ఇద్దరు నేతలు చర్చించుకున్నారు. రెండు దేశాలకు పరస్పరం ప్రయోజనం చేకూర్చే అంశాలకు, విశ్వసనీయ భాగస్వామ్యానికి రెండు దేశాలు కట్టుబడి ఉన్నాయని ప్రధాని మోదీ ట్విటర్‌లో పేర్కొన్నారు.

## ఒళ్లు గగుర్పొడిచేలా, 8 గంటల పాటు..

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్ 28 జనవరి ( క్రాంతి న్యూస్ ):

అయితే.. గురుమూర్తి ఎలాంటి క్షణికావేశంలోనో ఈ హత్య చేయలేదని.. అంతా ఉద్దేశ్యపూర్వకంగానే, పక్కా ప్రణాళికతో ముందుగా తాను అనుకున్నట్టుగా.. అతి క్రూరంగా, కిరతకంగా చంపేసి, డెడ్‌బాడీని మాయం చేసినట్టుగా సీపీ తెలిపారు. తన సర్వీసులో ఇంతటి క్రూరమైన హత్య కేసును చూడలేదని సీపీ సుధీర్ బాబు పేర్కొనటం గమనార్హం.

ఏపీలోని ప్రకాశం జిల్లాకి చెందిన గురుమూర్తి, వెంకట మాధవి దంపతులు మీర్‌పేట పరిధిలోని జిల్లెలగూడలో ఉంటున్నారని సీపీ సుధీర్ బాబు తెలిపారు. గురుమూర్తి గతంలో ఆర్మీలో పూర్తి కాలం జవానుగా పని చేసి రిటైర్ అయ్యాడు. ఇప్పుడు ప్రైవేటు కంపెనీలో పని చేస్తున్నాడు. భార్యను హత్య చేయాలన్న ఉద్దేశంతోనే.. ముందస్తుగా తన ఇద్దరు పిల్లలను గురుమూర్తి బంధువుల ఇంట్లో ఉంచి వచ్చాడని తెలిపారు. జనవరి 16వ తేదీ ఉదయం 8 గంటలకు నిద్రలేచిన వెంటనే ఉద్దేశ్యపూర్వకంగానే.. వెంకట మాధవితో గురుమూర్తి గొడవ పెట్టుకున్నాడు. ఈ గొడవలో భాగంగానే.. మాధవిని చంపాలని గురుమూర్తి డిసైడ్ అయ్యాడు. ఈ క్రమంలోనే.. మాధవిని చెంపపై కొట్టగా.. గోడకు తాకి కుప్పకూలింది. స్పృహ కోల్పోయినా.. ఆమెను చంపాలన్న ఉద్దేశంతో.. ఆమెపై కూర్చొని గొంతు నులిమి ఊపిరాడకుండా చేసి చంపేశాడు.

"చనిపోయిందని నిర్ధారించుకున్న తర్వాత.. మాధవి శరీరంపై ఉన్న బట్టలను తొలగించాడు. మృతదేహాన్ని బాత్రూంలోకి తీసుకొని లాక్కెళ్లాడు. కిచెన్‌లో ఉన్న పెద్ద కత్తి తీసుకొచ్చాడు. మొదట మొండెం నుంచి తలవేరు చేశాడు. ఆ తర్వాత మాధవి భుజాలను కట్ చేశాడు. ఆ తర్వాత బాడీ నుంచి కాళ్లను కూడా కట్ చేసి వేరు చేశాడు. కాళ్లు, చేతులను ఒక మొద్దుపై ముక్కలు ముక్కలుగా చేశాడు. ఆ ముక్కలను బకెట్లో వేసి.. వాటర్ హీటర్ సహాయంతో కొన్ని గంటలపాటు ఉడికించాడు. ఆ ముక్కలన్నీ బాగా ఉడికిన తర్వాత.. ఆ భాగాలను తీసి పెద్ద స్టవ్ మీద బాగా కాల్చాడు. బాగా కాలిన తర్వాత వాటిని ఎముకలను రోటిలో వేసి దంచి పౌడర్ చేశాడు. ఆ పౌడర్‌ను ఓ పెంటింగ్ బకెట్‌లో నింపాడు. ఆ బకెట్‌ను తీసుకెళ్లి చెరువుతో కలిపేశాడు." అని సీపీ వెల్లడించారు.

అయితే.. కిచెన్ డోర్, ఇంట్లోని తలుపులు, కిటీకీలు తెరిచి ఉంచే గురుమూర్తి ఇదంతా చేసినట్టుగా సీపీ సుధీర్ బాబు తెలిపారు. అయితే.. మాధవిని చంపి ముక్కలుగా చేసి వాటిని ఉడికించి పౌడర్‌గా చేసేందుకు.. సుమారు 8 గంటల సమయాన్ని తీసుకున్నట్టుగా పోలీసులు తెలిపారు. ఇక.. ఇంట్లో ఎలాంటి ఆధారం దొరకకుండా ఉండేందుకు.. డిటర్జెంట్‌తో పాటు ఫినాయిల్‌తో ఇంటికి బాగా కడిగినట్టుగా వివరించారు.

ఆ తర్వాత తన ఇద్దరు పిల్లలను ఇంటికి తీసుకొచ్చాడని సీపీ చెప్పారు. పిల్లలు తమ తల్లి ఏదని అడిగితే.. తనతో గొడవపెట్టుకుని ఎక్కడికో వెళ్లిపోయిందని.. లేనిపోని మాటలు చెప్పి నమ్మించాడు. అత్త, మామలకు కూడా ఇదే విషయం చెప్పాడని తెలిపారు. ఇంత చేసినా.. గురుమూర్తికి మాత్రం కొంచెం కూడా పశ్చాత్తాపం లేదని సీపీ తెలిపారు. గురుమూర్తి ఒక నరరూప రాక్షసుడిలా ప్రవర్తించినట్టుగా సీపీ చెప్పుకొచ్చారు.

ఈ ఘటనలో మొత్తం 16 వస్తువులను సీజ్ చేశామని రాచకొండ సీపీ చెప్పారు. గురుమూర్తిని అదుపులోకి తీసుకున్నప్పటి నుంచి విచారణను పక్కదారి పట్టించే ప్రయత్నం చేశాడని.. ఆధారాలు దొరికిన తర్వాత కూడా తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశాడని సీపీ సుధీర్ బాబు పేర్కొన్నారు. గురుమూర్తిని కస్టడీలోకి తీసుకుంటామని.. దర్యాప్తు ఇంకా కొనసాగుతుందని తెలిపారు. అసలు అంత క్రూరంగా తన భార్యను హత్య చేయటానికి కారణాలేంటన్నది త్వరలో వెల్లడిస్తామని సీపీ సుధీర్ బాబు చెప్పుకొచ్చారు.



## బుద్ధిలేని అధ్యక్షుడు వచ్చాడని ప్రజలు నవ్వుతున్నారు..

### కుంభమేళాలో రాజాసింగ్ కామెంట్స్

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు రాజాసింగ్.తీర్థరాజ్ ప్రయాగ్‌లోని త్రివేణి సంగమంలో పుణ్యస్నానం ఆచరించటం తనకు అద్భుతమైన ఆధ్యాత్మిక అనుభవాన్ని ఇచ్చిందని.. తన మనస్సును, ఆత్మను కొత్త చైతన్యంతో నింపిందని రాజాసింగ్ తెలిపారు. గంగామాత స్వచ్ఛమైన ప్రవాహం భారత సాంస్కృతిక, సంప్రదాయాలకు ప్రతీకగా అభివర్ణించారు. మహా కుంభమేళా లాంటి దివ్యమైన కార్యక్రమం.. భారతీయ సంస్కృతి గొప్పతనాన్ని సజీవంగా ఉంచుతుందన్నారు. అందరూ ఈ శుభ సందర్భంలో భాగమై ఈ అపూర్వమైన ఆధ్యాత్మిక అనుభూతిని పొందాల్సిందిగా తెలిపారు.మరోవైపు.. కుంభమేళాపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే చేసిన వ్యాఖ్యలపై రాజాసింగ్ తీవ్రంగా స్పందించారు. యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ కుంభమేళాకు చేసిన ఏర్పాట్లు చాలా బాగున్నాయని అభిప్రాయపడ్డారు. ఒకవైపు కోట్లలో భక్తులు వచ్చి ఇక్కడ పుణ్యస్నానాలు చేస్తుంటే.. కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే మాత్రం వ్యతిరేఖంగా కామెంట్స్ చేస్తున్నారని మండిపడ్డారు.స్నానం చేస్తే భోజనం వస్తుందా..? అని మాట్లాడుతున్నారని గుర్తుచేసిన రాజాసింగ్.. మహా కుంభమేళాకు భోజనానికి సంబంధమేంటని ప్రశ్నించారు. కాంగ్రెస్ అగ్రనేతలు ఖర్గే, రాహుల్, సోనియా.. చేతకాని కాంగ్రెస్ ప్రతి విషయం రాజకీయం చేస్తోందన్నారు. కాంగ్రెస్ దగ్గర మాట్లాడడానికి వేరే విషయం లేక కుంభమేళాపై కామెంట్స్ చేస్తున్నారని ప్రజలు నవ్వుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి బుద్ధి లేని అధ్యక్షుడు వచ్చాడని కూడా ప్రజలు నవ్వుతున్నారని తీవ్ర విమర్శలు చేశారు. హిందూ మనోభావాలు దెబ్బతీసే మాటలు మాట్లాడొద్దని.. లేదంటే ఎక్కడా కూడా కాంగ్రెస్ ఉండదని హెచ్చరించారు.కుంభమేళాపై ఖర్గే చేసిన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలని రాజాసింగ్ డిమాండ్ చేశారు.



## రైతు భరోసా చిల్లర పంచాయితీనా ముఖ్యమంత్రి గారు..?

### సూటిగా ప్రశ్నించిన హరీశ్‌రావు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్,28జనవరి(క్రాంతిన్యూస్): పొంతన లేకుండా మీరు చెప్పిన కంపెనీలు, పెట్టుబడుల లెక్కలు యావత్ తెలంగాణ ప్రజానీకం గమనించింది. అంతా డొల్ల ప్రచారం అని తేలిపోయింది. రైతు భరోసా కోసం గంపెడు ఆశతో, కొండంత ఆందోళనతో ఎదురుచూస్తున్న రైతుల ఆరాటాన్ని చిల్లర పంచాయితీ అంటవా? ఇంతక ముందు రైతు బంధును బిచ్చం అన్నవు, ఇప్పుడు రైతు భరోసాను చిల్లర పంచాయతీ అంటున్నవు. సంక్రాంతికి ఇస్తానన్న సంగతి తేలిపోయింది, చబ్బీస్ (26) జనవరి చేదు మాత్రనే అయ్యింది, ఇప్పుడు మార్చి 31 దాకా గడువు పెంచినవు అని హరీశ్‌రావు మండిపడ్డారు.జర్నలిస్టులు ఇదేమని అడిగితే, చిల్లర పంచాయితీ అంటున్నవు. అప్పుల పాలవుతున్న రైతుల ఆవేదన పక్కన పెట్టి మీ ప్రచారం వినాలా? రైతుల అప్పులు ముఖ్యమా.? దావోస్ డప్పులు ముఖ్యమా..? మీ సెల్ఫ్ డబ్బాకు, మీ వెకిలి సెటైర్లకు కాలం చెల్లింది. ఇకనైనా కళ్ళు తెరువు రేవంత్ రెడ్డి. నీలో అటెన్షన్ డిక్రీసింగ్ డిజార్డర్ మొదలైంది. నీ మాటలు ఎవరు నమ్మడం లేదనే ఆందోళన పెరిగిపోయింది. మంచి మానసిక వైద్యుడిని సంప్రదించడం మంచిది అని రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు సూచించారు.

## ర్యాష్ డ్రైవింగ్‌తో ఇద్దరు యువకులకు గాయాలు




హైదరాబాద్ 28 జనవరి ( క్రాంతి న్యూస్ ): బైక్ మీద వేగంగా వెళ్తూ కారును ఢీకొట్టడంతో ఇద్దరు యువకులు గాయాలపాలయ్యారు. ఈ ఘటన ఫిలిం నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. ఫస్ట్ లాన్సర్ సమీపంలోని సయ్యద్‌నగర్‌కు చెందిన విద్యార్థి(17) తన స్నేహితుడి(17)తో కలిసి అర్ధరాత్రి దాటిన తర్వాత బైక్ మీద బంజారాహిల్స్ రోడ్ నెం 12 నుంచి జూబ్లీహిల్స్ రోడ్ నెం 92మీదుగా వెళ్తున్నారు.ఈ క్రమంలో బైక్ అదుపుతప్పి ముందు వెళ్తున్న కారును ఢీకొట్టడంతో గాల్లోకి ఎగిరి కిందపడ్డారు. ఈ ప్రమాదంలో ఇద్దరు తీవ్రంగా గాయపడగా స్థానికులు అంబులెన్స్‌లో ఉస్మానియా హాస్పిటల్‌లో చేర్పించారు. బైక్ నడిపిన యువకుడికి లైసెన్స్ లేదని పోలీసుల విచారణలో తేలింది. దీంతో ర్యాష్ డ్రైవింగ్ చేయడంతో పాటు కారును ఢీకొట్టిన విద్యార్థి మీద బీఎన్ఎస్ 125(ఏ), 281తో పాటు ఎంవీ యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాము



పర్వతగిరి, 28 జనవరి ( క్రాంతి న్యూస్ ): వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ నా నియోజకవర్గ పరిధిలోని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాము, నాయకులకు గాని ధనికులకు గాని ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వబోను, ఒకవేళ ఇచ్చిన కానీ వాటిని మళ్ళీ మేము తీసుకొని నిజమైన అర్హులకే ఇస్తాము, మిమ్మల్నీ ఎవరైనా ఇండ్లు ఇప్పిస్తాము అనీ చెప్పి డబ్బులు అడుగుతే మా ద్రుష్టి కీ తీసుకోని రండి వారి పైన చట్టపరంగా చర్యలు తీసుకునే విధంగా ముందుకు వెళ్తాను. మీరు ఎవరు కూడా మాకు ఇందిరమ్మ ఇండ్లు గానీ రేషన్ కార్డు గానీ పెన్షన్ గానీ రావడం లేదని అధైర్య పడాల్సిన అవసరం లేదు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తానన్నారు. ప్రతిపక్ష బీఆర్ఎస్ బిజెపి నాయకుల మాటలు, బొకర్ల మాటలు విని మీరు ఎవరు మోసపోవద్దు గత ప్రభుత్వ ఎమ్మెల్యే లాగా మాటలు చెప్పే వాన్ని కాదు నేనే స్వయంగా నేను మీ దగ్గరికి వచ్చి మీ సమస్యలు వీని వాటిని పరిష్కరిస్తాననీ వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు హామీ ఇచ్చారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించిన జాటోతు శ్రీనివాస్



**పర్వతగిరి, 28 జనవరి ( క్రాంతి న్యూస్ ):** పర్వతగిరి మండలం నారాయణపురం గ్రామానికి చెందిన కందికట్ల అశోక్, సింగిడి సతీష్ లకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ అందించినారు. సందర్భంగా శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ శాసనసభ్యులు కేఆర్ నాగరాజు గ ఈ ప్రాంత ప్రజల అభివృద్ధి కోసం ప్రజల ఆరోగ్య సమస్యలపై నిరంతరం పనిచేస్తున్నాడని శ్రీనివాస్ నాయక్ అన్నారు. ఈ ప్రాంత ప్రజలకు నాణ్యతమైన విద్య వైద్యం అందించే దిశగా మా నాయకుడు సేవలు అందిస్తున్నారని ప్రజా ప్రభుత్వంలో బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ ఫలాలు వందే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని శ్రీనివాస్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కొత్తూరు రవి, భాస్కర్,సీనియర్ నాయకులు దొరికికొమురయ్య,అయినవోలు దేవస్థానం డైరెక్టర్ బందెల వెంకన్న,సీనియర్ నాయకులు బెల్లం కుమార్, స్వామి, ఎస్టి సెల్ అధ్యక్షులు భాస్కర్ నాయక్, రోలకల్ గ్రామ పార్టీ అధ్యక్షులు మంగ్యనాయక్, వీరస్వామి, కత్తుల శ్రీనివాస్, తదితర కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మల్లేశం కుటుంబ సభ్యులకు 12,900/-ఆర్థిక సహాయం



పర్వతగిరి, 28 జనవరి ( క్రాంతి న్యూస్ ): ఐనవోలు మండల కేంద్రంలో ఇటీవల మరణించిన రాజరాపు మల్లేశం కుటుంబ సభ్యులను పరామర్శించి ,12,900/–ఆర్థిక సహాయం అందించిన శాలివాహన యూత్ సభ్యులు. ఈకార్య క్రమంలో రమేష్, అనిల్, నరేష్, శివకుమార్, మహేందర్, రవీందర్, రాజు, సంతోష్, మధుకర్, నాగరాజు, రాజ్కుమార్, అరవింద్, రాజశేఖర్, సుమన్, ప్రవీన్, కమారస్వామి, రాకేష్, చంటి, రంజిత్, తరుణ్, దేవేందర్ ,శ్రీకాంత్, కృష్ణంరాజు, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ డివిజన్లో కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ పర్యటన



రామచంద్రపురం, 28 జనవరి( క్రాంతి న్యూస్ ): రామచంద్రపురం డివిజన్ కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ ఆధ్వర్యంలో రామచంద్రపురం డివిషన్లో జిహెచ్ఎంసి డిప్యూటీ కమీషనర్ సురేష్ అన్ని విభాగాల అధికారులతో కలిసి రామచంద్రపురం శ్రీనివాస్ నగర్ కాలనీ సండే మార్కెట్ వద్ద ఉన్న బాలవిహార్ పార్క్ లో చివరిదశలో జరుగుతున్న అభివృద్ధి,సుందరీకరణ పనులను పరిశీలించడం జరిగింది.త్వరలోనే పనులు పూర్తి కానున్న సందర్బంగా ఇంకా పార్క్ అభివృద్ధి లో మిగిలి ఉన్న కాంపౌండ్ వాల్, ఓపెన్ జిమ్, లైటింగ్ కొరకు నిధులు మంజూరు చేయిస్తే,ప్రజలకు ఎంతగానో ఉపయోగదాయకంగా మారుతుంది అని కార్పొరేటర్ ,స్థానిక నాయకులూ కోరగా త్వరలోనే మంజూరు చేయించి,ఒక ఆహ్లాదకరమైన ప్రదేశంగా జోనల్ కమీషనర్ తో చేర్చించి తీర్చిదిద్దుతాం అని డిప్యూటీ కమీషనర్ హామీ ఇవ్వడం జరిగింది.వారితో స్థానిక నాయకులు పాలుగోన్నారు.

## సృజన లక్ష్మీనగర్ కాలనీలో కమ్యూనిటీ భవనాన్ని ప్రారంభించిన కాటా శ్రీనివాస్ గౌడ్ దంపతులు




**అమీన్ పూర్, 28జనవరి ( క్రాంతి న్యూస్ ):** అమీనుపూర్ మున్సిపల్ 13 వార్డు పరిధిలోని సృజనలక్ష్మీ నగర్ కాలనీలో పటాన్ చెరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, 15 వార్డు కౌన్సిలర్ కాటా సుధా శ్రీనివాస్ గౌడ్ దంపతులు 26–1–2025 తేదీన రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసి, భరత జాతి ఔన్నత్యాన్ని కొనియాడారు. మంగళవారం కౌన్సిలర్ జి. లావణ్య శశిధర్ రెడ్డి తమ సొంత నిధులు 15 లక్షల రూపాయలతో సృజన లక్ష్మీ నగర్ కాలనీలో నిర్మించిన కమ్యూనిటీ భవనాన్ని ఉదయం 11–30 గంటలకు కాటా శ్రీనివాస్ గౌడ్ దంపతులు ప్రారంభించారు. కమ్యూనిటీ భవనాన్ని ప్రారంభించటానికి విచ్చేసిన కాటా శ్రీనివాస్ గౌడ్ దంపతులకు సృజన లక్ష్మీ నగర్ కాలనీవాసులు పూర్ణ కలశంతో, సన్నాయి మేళంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ అనిరుధ్ రెడ్డి, మున్నా, బీరంగూడ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానం ఛైర్మన్ సుధాకర్ యాదవ్ దేవస్థానం పాలక మండలి సభ్యులు, అమీనుపూర్ మున్సిపల్ పరిధిలోని అన్ని కాలనీల నాయకులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కె.ఎస్.జి. యువసేన కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొన్నారు. సృజనలక్ష్మీ నగర్ కాలని వాసులు కమ్యూనిటీ భవనం నిర్మించిన కౌన్సిలర్ . లావణ్య శశిధర్ రెడ్డి, అమీనుపూర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి. శశిధర్ రెడ్డి కిహృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కమ్యూనిటీ భవనాన్ని ప్రారంభించిన కాటా శ్రీనివాస్ గౌడ్ దంపతులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కమ్యూనిటీ భవనానికి స్థలం ఇచ్చిన రామిరెడ్డి, శ్రీనివాస్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం కన్నుల పండుగలా సాగింది. వచ్చిన ముఖ్య అతిథులకు, నాయకులకు ధన్యవాదాలు తెలపడంతో కార్యక్రమం ముగిసింది.

## పద్మశ్రీ అవార్డు పురస్కారం అందుకుంటున్న మంద కృష్ణ కు సామాజిక ఉద్యమ శుభాకాంక్షలు తెలిపిన దళిత రత్న అవార్డు గ్రహీత చిన్నపాక శ్రీనివాస్



పర్వతగిరి, 28 జనవరి ( క్రాంతి న్యూస్ ): ఈ సందర్భంగా లిదళిత రత్న అవార్డు గ్రహీత చిన్నపాక శ్రీనివాస్ మాట్లాడుతూ.. మాదిగ దండోరా ఉద్యమంతో మంద కృష్ణ అనతికాలంలో మాదిగలకు ఆత్మగౌరవ ప్రతికగా నిలిచారు.మాదిగ దండోరా ఉద్యమాన్ని ఉమ్మడి రాష్ట్రవ్యాప్తంగా వ్యాపింప జేశారు. 1994 ఎస్సీ వర్గీకరణ ఉద్యమం మొదలుకొని తెలంగాణ ఉద్యమం, అనేక సామాజిక ఉద్య మాలు చేశారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో ఆగస్టు 1న 2024న సుప్రీం కోర్టు వెల్లడించిన అనుకూల తీర్పు వరకు 30 ఏళ్లుగా మంద కృష్ణమాది గకు ఉద్యమాల చరిత్ర ఉంది.మంద కృష్ణ అన్నా,మాదిగ ఉపకులాలకు విద్య, ఉద్యోగ రంగా ల్లో జరుగుతున్న అన్యాయాన్ని తెలుసుకొని ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ కోసం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితిని స్థాపించారన్నారు, ఓ వైపు ఎస్సి వర్గీకరణ ప్రధాన ఏజండగా ఉద్యమిస్తేనే, దివ్యాగులు, వితంతువులు, ఒంటరి మహిళలకు పింఛను, రేషన్ బియ్యం కోట పెంపు,గుండె జబ్బుల, పిల్లలకు ఆపరేషన్, ఆరోగ్రశ్రీ పథకం అమలు వంటి అనేక సామాజిక ఉద్యమాలకు కృష్ణన్న నాంది పలికారు. ఎస్ సి, ఎస్ టీ, బీసీ,కుల సమస్యలకు పునాదిగా నిలిచారు.యావత్ తెలుగు రాష్ట్రాల ప్రజల మన్ననలు పొందిన మంద కృష్ణ మాదిగ కు పద్మశ్రీ అవార్డు రావడం అభినందనీయం,ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ,భవిష్యత్ లో కూడా మరిన్ని ఉన్నత సత్కారాలు పొందాలని దళిత రత్న అవార్డు గ్రహీత చిన్నపాక శ్రీనివాస్ ఆకాక్షించారు.

## భూకబ్జాలపై హైడ్రా మరోసారి కన్నెర్ర జేసింది..



అమిన్పూర్, 28 జనవరి ( క్రాంతి న్యూస్ ): సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ పెద్ద చెరువు సమీపంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన ఫెన్సింగ్ ను హైడ్రాఅధికారులు కూల్చివేశారు. సర్వే నెంబర్ 193, 194,323 లలోని 24 ఎకరాల స్థలంలో నిర్మించిన ప్రహరీ గోడనుపద్మావతి నగర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఫిర్యాదు మేరకు హైడ్రా అధికారులు గతంలో కూల్చివేశారు. అనంతరం సదరు ఫెన్సింగ్ ను మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, శిష్ల రమేష్, రోహిత్ పుల్లారెడ్డిలు తిరిగి నిర్మించారని అసోసియేషన్ వాసులు పేర్కొన్నారు. అసోసియేషన్ సభ్యులు హైడ్రా ఫిర్యాదు ఇవ్వడం తో అధికారులు తిరిగి మళ్ళీ ప్రహరిగొడను కూల్చి వేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు తనుజ, వెంకటేష్ మాట్లాడుతూ.. . గతంలో అధికారులు కూల్చిన గోడను తిరిగి నిర్మించడంతో తమకు సంబంధించిన ప్లాట్లను చేరుకోవడం ఇబ్బంది కరంగా ఉందని తమ స్థలాలను కబ్జా చేయడానికి యత్నిస్తున్న వారిపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని కోరారు.

# సినిమా ఇండస్ట్రీకి పండుగ..

**: నటి ఎస్తేర్**




హైదారాబాద్,28 జనవరి( క్రాంతి న్యూస్ ) : సౌమిత్ మీడియా, మోర్డు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ ఈవెంట్ సినిమా ఇండస్ట్రీకి నిజమైన పండుగ అని నటి ఎస్తేర్ అన్నారు. మంగళవారం ప్రసాద్ ల్యాబ్స్ ఆవరణలో ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ కు సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సినిమా ఇండస్ట్రీలో ప్రతిభ ఉన్న కళాకారులను గుర్తించి ఒక వేదిక పైకి తీసుకువచ్చి అవార్డులతో సత్కరించి ప్రోత్సహించడం ఒక మహత్తరమైన కార్యక్రమం అని ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఇంటర్నేషనల్ ఈవెంట్ ఆర్గనైజర్ సౌమిత్ మీడియా అధినేత డాక్టర్ వంశీకృష్ణ, మోర్డు స్వచ్ఛంద సంస్థ అధినేత శ్రీనివాస్ లను అభినందించారు. ఈ కార్యక్రమంలో వైబ్ మీడియా అధినేత శ్రీధర్ యాలాల, టీజీ 24 టీవీ అధినేత మహమ్మద్ యాసిఫ్ పాషా, నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రిక ఎడిటర్ గొడిశాల సోమన్న, విజయచిత్ర ఎడిటర్ విజయ్ , ఈవెంట్ బ్రాండ్ అంబాసిడర్ మీను సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## రెండు గ్రామపంచాయతీలను అమీన్పూర్ మున్సిపాలిటీలో చేర్చండి..



పటాన్చెరు, 28 జనవరి ( క్రాంతి న్యూస్ ): అమీన్పూర్ మండలంలో మిగిలిన. జానకంపేట, వడక్ పల్లి గ్రామాలను అమీన్పూర్ మున్సి పాలిటీలో చేర్చాలని. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్ ను పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. ఈ మేరకు హైదరాబాద్ లోని ఎంఏయుడి కార్యాలయంలో ఇందుకు సంబంధించిన ప్రతిపాదన అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. అమీన్పూర్ మండల పరిధిలోని ఎనిమిది గ్రామపంచాయతీలలో ఆరు గ్రామపంచాయతీలను ఇటీవల అమీన్పూర్ మున్సిపాలిటీలో విలీనం చేయడం జరిగిందని తెలిపారు. రెండు గ్రామాలు విలీనం కాకపోవడంతో పరిపాలనాపరంగా.. అభివృద్ధి కోణంలో తీవ్ర నష్టం జరుగుతుందని తెలిపారు. మిగిలిన రెండు గ్రామాల అంశంలో వెంటనే నిర్ణయం తీసుకోవాలని కోరడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

## ఎంపీడీఓ కు ధన్యవాదములు తెలిపిన జాటోతు శ్రీనివాస్



పర్వతగిరి,28 జనవరి(క్రాంతిన్యూస్): కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ మంగళవారం 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో పర్వతగిరి మండలం ఉత్తమ అధికారిగ ప్రశంశ పత్రం జిల్లా కలెక్టర్ గ చేతులమీదుగ అందుకున్న పర్వతగిరి ఎం పి డి ఓ మాలోత్ శంకర్ నాయక్ ను కలిసి సన్మానించినారు.కాంగ్రెస్ మండల పార్టీ 'అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్,మండలపరిధిలో ఉత్తమ అధికారులుగా ఎంప్కికైన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపరు ఇ కార్యక్రమంలో ఎస్ టి సెల్ అధ్యక్షులు భాస్కర్ నాయక్ వంగా సాయికృష్ణ యాదవ్,జంగా సాంబయ్య యాదవ్ మంగ్యా నాయక్ పాల్గొన్నారు

KR TV మన క్రాంతి
ఆంధ్రప్రదేశ్
epaper.krtvnews.com

## కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై వివక్షత చూపడం సరికాదు

### పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు



ప్రజా యుద్ధ నౌక గద్దర్ గారిపై కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు ప్రజాయుద్ధం ఒక గద్దర్ పై దిగజారుడు వాక్యాలు చేయడం కేంద్ర హొమ్ శాఖ సహాయ మంత్రి బండి గారికి తగదు. బిజెపి నాయకులు ఎందుకు తెలంగాణ ప్రాంతం పై ఎప్పుడు చిన్నచూపు చూస్తూనే ఉన్నారు.దేశ ప్రధాని నరేంద్ర మోడీ గారు పార్లమెంట్ నిండు సభలో తల్లిని చంపి బిడ్డకు జీవం పోశారని తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావాన్ని తప్పు పట్టి అవమానపరచడం జరిగింది. పద్మశ్రీ ఎంపికలు కూడా తెలంగాణ రాష్ట్రం తరఫున పంపిన పేర్లను పరిగణలోకి తీసుకోకుండా అవమానపరచడం సరికాదు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డుల కోసం చుక్క రామయ్య, గద్దర్,గోరేటి వెంకన్న అందెశ్రీ ,జై వీర్ తిరుమలరావు గార్ల పేర్లను పంపడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం పంపిన పేర్లలో ఏ ఒక్కరికి కూడా పద్మశ్రీ అవార్డు వచ్చేస్తాయి లేదు అని బండి సంజయ్ గారు అనడం సరికాదు. ప్రభుత్వం పంపిన పేర్లలో ఏ ఒక్కరు కూడా పార్టీలకు అతీతంగా పేర్లు పంపడం జరిగింది. దానిలో వారికి ఆర్ఎస్ఎస్ ,బిజెపి సభ్యత్వం లేనందున వారు పద్మశ్రీ అవార్డు ల స్థాయికి తగ్గవాళ్లు కాదు కాదా బండి సంజయ్ గారు. గద్దర్ గారు. కమ్యూనిస్టు భావజాలం గల వ్యక్తి అని అంటున్నారు కదా మరి ఈటల రాజేందర్ గారు కూడా అదే భావజాలానికి చెందిన వ్యక్తి కదా వారికి ఎమ్మెల్యే టికెట్, ఎంపి టికెట్ ఇచ్చి గౌరవించుకున్నారు కదా మరి అప్పుడు కమ్యూనిస్టు భావజాలం కనిపించలేదా బండి సంజయ్ గద్దర్ నక్సలైట్ అయినప్పుడు ఈటల రాజేందర్ గారు మరి ఏమైతరో మీ విజ్ఞతకే వదిలేస్తున్నాం.

<u>గద్దర్ చేసిన ప్రజా పోరాటాలు తెలియక మాట్లాడుతున్నారు..</u>

70 సంవత్సరాలుగా ప్రజల కోసం గద్దర్ గొంతు ఎత్తి పాడారు.రజాకార్ల పాలన మీద యుద్ధం చేసింది గద్దర్ గారు.పాటలు, సాహిత్యం ద్వారా ప్రజల్ని చైతన్యపరిచిన ఉద్యమ దీపిక గద్దర్ గారు. 1969 పుట్టిన ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న గానమా అని పాటతో ఉద్యమానికి ఊపిరి పోశారు గద్దర్ గారు.తెలంగాణ ఉద్యమంలో విద్యార్థుల ప్రాణాలు కోల్పోతుంటే చూసి చలించి ముందుండి ఉద్యమాన్ని నడిపిన యుద్ధ నౌక గద్దర్ గారు.గద్దర్ గారి గురించి కనీస అవగాహనా లేని బండి సంజయ్ గారు ఇకనైనా గద్దర్ గారి పై చేసిన వ్యాఖ్యలని ఉపసంహరించుకోవాలని గట్టు రాజు గారు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం గురించి తక్కువ చేసి మాట్లాడటం ఇకముందు చేస్తే రాష్ట్రంలో బిజెపి నాయకులను ఎక్కడికక్కడే అడ్డుకుంటామని హెచ్చరించడం జరిగింది.

## రైతు, కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో మిర్చి రైతులకు నష్టపరిహారం చెల్లించాలంటూ నిరసన



ఏరుకుళ్ళు తెగులు వలన నష్టపోయిన మిర్చి పంట రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూ రైతు, కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం తాహసిల్దార్ కార్యాలయం ముందు బైఠాయించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రైతు సంఘం డివిజన్ నాయకులు కాకనబోయిన లింగారావు మాట్లాడుతూ మండలంలోని రామచంద్రుని పేట, షేర్ మహమ్మద్ పేట, తక్కెలపాడు, బూదవాడ తదితర గ్రామాల్లో మిర్చి పంట ఏరుకుళ్ళు తెగులు సోకి పంట ఎండిపోయింది దీంతో రైతుల చేతికి అందిన పంట నష్టపోవడంతో లక్షలాది రూపాయలు నష్టం వాటిల్లింది. కాబట్టి ప్రభుత్వం తక్షణమే పంట నష్టపరిహారాన్ని అంచనా వేసి ఎకరానికి లక్ష రూపాయలు నష్టపరిహారం అందించాలని, పండిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, జస్టిస్ స్వామినాథన్ కమిటీ సిఫార్సులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం మండల తహసిల్దార్ కార్యాలయం సిబ్బంది, శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్, మాజీ ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను, హార్టికల్చర్ అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు ఎస్ నాగమణి కోటా కృష్ణ దంతాల నరేంద్ర రావేళ్ళ శేషు వివి రాంప్రసాద్ కే వెంకటేశ్వరరావు, షేక్ గౌస్ మియా, కోట రవికుమార్, రామచంద్రన్నపేట సర్పంచ్ మద్దుల రామకృష్ణ, రైతులు పుట్టం అనంత రాములు, ఆరెగడ్డ పెద్ద వెంకయ్య, రాయల నరసింహారావు, కమ్మలపల్లి అప్పారావు, సుక్క యాకోబు, బొల్లు నాగేశ్వరరావు, మద్దుల శ్రీనివాసరావు, మద్దుల లక్ష్మణ, కమ్మలపల్లి వినోద్, సుక్క రాజు, సుక్క శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## దళిత బిడ్డ ప్రజాయుద్ధనౌక గద్దర్ పద్మశ్రీ అవార్డును వ్యతిరేకించిన కేంద్రమంత్రి బండి సంజయ్ ఇంటి ముందు చావు డప్పు మోగిస్తాం

### తిప్పారపు సంపత్ టిపిసిసి ఎస్సి డిపార్ట్మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇంచార్జి



ప్రజా నౌక గద్దర్ జాతికి చేసిన సేవను గుర్తిస్తూ కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డుకు సిఫార్సు చేస్తే కేంద్రమంత్రి బండి సంజయ్ గద్దర్ను కించపరిచేలా మాట్లాడడం హేయనీయమని టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇంచార్జ్ తిప్పారపు సంపత్ అన్నారు. గద్దర్ కు పద్మశ్రీ అవార్డు సిఫార్సును వ్యతిరేకించిన బండి సంజయ్ మాటలను ఆయన ఖండించారు. గద్దర్ దళిత సామాజిక వర్గం మాల కుటుంబంలో పుట్టి తనకోసం ఏ రోజు పనిచేయలేదని, పేద, పీడిత, బడుగు, బలహీన వర్గాల కోసమే ఆయన పోరాటం కొనసాగించారాని అన్నారు. గద్దర్ ఈరోజు బిజెపి వాళ్ల మీద దాడులు చేయాలని ఎక్కడ ప్రకటించలేదని కానీ ప్రతిసారి బిజెపి వాళ్లు గద్దర్ పై కుట్రలు చేస్తూనే ఉన్నారని ఇది సరైన పద్ధతి కాదని మానుకోవాలని బండి సంజయ్ ఇలాంటి మతతత్వ వాదులకు హెచ్చరిస్తున్నాం, గతంలో ప్రభుత్వానికి మావోయిస్టులకు జరిగిన చర్చలలో కూడా క్రియాశీల పాత్ర పోషించిన వ్యక్తి గద్దర్ అని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో కూడా తెలంగాణ నినాదాన్ని తారాస్థాయికి చేర్చిల వారిలో గద్దర్ కూడా ప్రముఖ పాత్ర పోషించాలని కొనియాడారు. కేంద్ర ప్రభుత్వం స్వయంగా దేశ ప్రధాని గద్దర్ సేవలను గుర్తించి పద్మశ్రీ అవార్డుకు సిఫార్సు చేస్తే బండి సంజయ్ విమర్శించడం సిగ్గుచేటు అన్నారు. గద్దర్ మరణానంతరం ఇదే మీ ప్రధానమంత్రి మోడీ వారి కుటుంబానికి గొప్ప వ్యక్తి అని లేఖ రాసిన సంగతి మర్చిపోయారా అని ఆయన ప్రశ్నించారు. పద్మశ్రీ అవార్డుకు గద్దర్ ఎంపిక చేయడానికి అడ్డుకోవాలని చూస్తే బండి సంజయ్ ఇంటి ముందు దళితులమంతా వెళ్లి చావు డబ్బు కొట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. గద్దర్ సేవలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన అభినందించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ జీడి రవితేజ, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు చల్లూరి రాహుల్.

## అంగడిపేటలోని అల్లం చెరువులో మురుగునీరు కలవకుండా చర్యలు చేపట్టండి

### ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



132 - డివిజన్ అంగడిపేటలోని అల్లం చెరువును కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మిషన్ కాకతీయ పథకంలో భాగంగా సుమారు 40 లక్షల రూపాయల వ్యయంతో సుందరీకరించిన అల్లం చెరువును సమీప కాలనీ వాసులకు ఆహ్లాద వాతావరణాన్ని అందించేందుకు సుందరీకరించామని, ఈ అల్లం చెరువులో మురుగు నీరు కలవకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈఈ లక్ష్మీ గణేష్, డిఈ పాపమ్మ, ఏఈ అనురాగ్, వాటర్ వర్క్స్ డీజిఎం రాజేష్, మేనేజర్ అనుషా తదితరులు పాల్గొన్నారు.

## మాట ఇచ్చాం అమలు చేశాం

### రైతుల ఖాతాలో జమ అవుతున్న "రైతు భరోసా" అమౌంట్

### రైతు సంక్షేమానికే కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

### యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు అజయ్ రెడ్డి యార



ఇందిరమ్మ రాజ్యం లో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల అభ్యున్నతి కోసం పాటుపడిందని ఇచ్చిన హామీలలో భాగంగా జనవరి 26వ తేదీ గణతంత్ర దినోత్సవం నుంచి రైతుల ఖాతాలలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి సంబంధించిన డబ్బులను జమ చేస్తామని పేర్కొన్న రేవంత్ సర్కార్ ఇచ్చిన మాట ప్రకారమే సోమవారం నుంచి రైతు ఖాతాల్లో రైతు భరోసా డబ్బులను జమ చేస్తుందన్నారు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని, పదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన BRS రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని BRS చేసిన అప్పుకు సంబంధించి నెల నెల వడ్డీ చెల్లిస్తూనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మరోపక్క రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నారని పేర్కొన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి పాటుబడి ఉందని ఇచ్చిన హామీలను నెరవేర్చే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని పేర్కొన్నారు

## గ్రామాలను సందర్శించి పూర్తి స్థాయిలో నిఘా ఉంచాలి

### - పోలీసు అధికారులతో ఏర్పాటు చేసిన నేర సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ: రావుల గిరిధర్



ప్రతీ గ్రామాన్ని పోలీస్ అధికారులు సందర్శించి గ్రామాలలో పూర్తి స్థాయిలో నిఘా ఉంచి ఎప్పటికప్పుడు నేరాలకు సంబంధించిన సమాచారం ముందస్తుగా తెలుసుకోవాలని జిల్లా ఎస్పీ శ్రావుల గిరిధర్ ఐపీఎస్ పోలీసు అధికారులను ఆదేశించారు.మంగళవరం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలోని సమావేశ భవనంలో జిల్లాలోని డిఎస్పీలు, సీఐలు,అన్ని పోలీస్టేషన్ల ఎస్సైలతో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ నెలవారి నేరసమీక్ష సమావేశం నిర్వహించి పెండింగ్ కేసులు తెలుసుకొని చాలా కాలము నుండి పెండింగ్ లో ఉన్నటువంటి కేసులను సంబంధిత అధికారులు పూర్తి చేయాలని, పెండింగ్ ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులకు సంబంధించిన డాక్యుమెంట్స్ ఎఫ్ ఎస్ ఎల్ రిపోర్ట్స్, మెడికల్ సర్టిఫికెట్ త్వరగా తెప్పించి కేసులు చేదించాలన్నారు. ఈ నేర సమీక్షా సమావేశంలో ఎస్పీ గారు మాట్లాడుతూ... త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగేందుకు అవకాశం ఉన్నందున ప్రతి గ్రామాన్ని పోలీస్ అధికారులు వారానికి ఒక సారి సందర్శించి పూర్తి స్థాయిలో నిఘా ఉంచాలని,గ్రామాలలో సమస్యలు సృష్టించే వారిని ముందుగానే గుర్తించి తగు చర్యలు చేపట్టాలని అన్నారు. ఎక్కువ మంది పబ్లిక్ తో పోలీస్ అధికారులు కాంటాక్ట్ కావడం ముందస్తు సమచారం తెలుసుకునేందుకు అవకాశం ఉంటుందని అన్నారు.ఇసుక, పీ.డి.ఎస్ రైస్ అక్రమ రవాణా,పేకాట జరగకుండా పకడ్బందీగా నిఘా ఉంచి పట్టుకొని కేసులు నమోదు చెయ్యాలని అన్నారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో అధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి అక్కడ నివారణా చర్యలను చేపట్టాలని సూచించారు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూపెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి కేసులో సమగ్ర దర్యాప్తును చేపట్టి ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని తెలిపారు. గంజాయి అక్రమ రవాణా,మట్కా,బెట్టింగులు లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే విధంగా ప్రవర్తించే వ్యక్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు. పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో నిత్యం రోడ్లపై సంచరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ఉండాలని సూచించారు. పోలీస్ స్టేషన్ లకు కొత్తగా వచ్చిన సిబ్బందికి ప్రజలతో ఎలా మాట్లాడాలో, ఎప్పుడైనా సమస్యలు తలెత్తినపుడు ప్రజలతో ఎలా వ్యవహరించాలో తెలుసుకునేలా వారికి స్వేచ్ఛను కల్పించాలని, తరచు గ్రామాలను సందర్శించేలా చేసి విధుల పట్ల అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ నేర సమీక్షా సమావేశంలో వనపర్తి డిఎస్పి,వెంకటేశ్వరరావు , డిసిఆర్బి డిఎస్పి, ఉమా మహేశ్వరరావు,వనపర్తి సిఐ, క్రిష్ణ,కొత్తకోట సీఐ, రాంబాబు,ఆత్మకూర్ సిఐ, శివకుమార్,స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్,డిసిఆర్బి సిబ్బంది,ఐటి కోర్ సిబ్బంది,కార్యాలయం సిబ్బంది తదితరులు ఉన్నారు.

## దోడగుంటపల్లి పారిశుద్ధ్య కార్మికుడు అదృశ్యం



గ్రామ పరిశుద్ధ కార్మికుడు గత రెండు వారాల నుండి కనిపించడం లేదని కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. కుటుంబ సభ్యుల ప్రకారం మండల పరిధిలోని దొడగుంటపల్లి గ్రామానికి చెందిన పారిశుద్ధ్య కార్మికుడు కృష్ణయ్య (35) సంక్రాంతి పండగ మరుసటి రోజు పని ఉన్నదని ద్విచక్ర వాహనంపై బయటకు వెళ్ళిన వ్యక్తి మంగళవారం వరకు ఇంటికి తిరిగి రాలేదని కుటుంబ సభ్యులు తండ్రి జిలకర నాగన్న తెలిపారు. తెలిసిన అందరితో సమాచార తీసుకోగా ఎవరి దగ్గర లేకపోవడంతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తప్పిపోయిన కార్మికుడికి భార్యతో స్వాతి ముగ్గురు పిల్లలు పాటు తల్లిదండ్రులు ఉన్నట్లు తెలిపారు. భార్య స్వాతి ఆందోళన చెందుతుంది పోలీస్ స్టేషన్లో కూడా ఫిర్యాది చేయడం జరిగిందని ఆమె తెలిపారు.

# యువతీ ఆత్మహత్య.. గూగుల్ సెర్చ్ కారణమా...?

**- ఇంట్లోనే ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య.. - చనిపోయేముందు గూగుల్‌లో ఏం సెర్చ్ చేసిందంటే?**




న్యూస్ డెస్క్, 28 జనవరి ( క్రాంతి న్యూస్ ): ఆమె ఒక ఇంటర్ ఫస్టియర్ చదివే విద్యార్థిని. ఇంట్లో ఎవరూ లేని సమయంలో చేయి, గొంతు కోసుకుని ప్రాణాలు తీసుకుంది. అయితే ఆ యువతి కుటుంబ సభ్యులు వచ్చి చూసే సరికి.. రక్తపు మడుగులో పడి ప్రాణాలు వదిలిన దృశ్యం కనిపించడంతో వారు కన్నీరుమున్నీరుగా విలపించారు. ఈ విషయాన్ని పోలీసులకు చెప్పడంతో వారు వచ్చి విచారణ ప్రారంభించారు. మొదట అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. ఆ యువతి సెల్‌ఫోన్ తీసుకుని దర్యాప్తు ప్రారంభించారు. ఆ చనిపోవడానికి ముందు ఆ యువతి సెల్‌ఫోన్‌లో ఏం సెర్చ్ చేసిందో చూసి.. పోలీసులు, ఆమె కుటుంబ సభ్యులు షాక్ అయ్యారు. మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో జరిగిన ఈ సంఘటన ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

ఒక మనిషి చనిపోయిన తర్వాత ఏం జరుగుతుందో తెలుసుకునేందుకే ఆ యువతి తన ప్రాణాలు తీసుకుందని పోలీసులు గుర్తించారు. ఆ యువతి సెల్‌ఫోన్ లాక్ తీసి.. ఆమె చివరిగా గూగుల్‌లో ఏం సెర్చ్ చేసిందో చూసి.. పోలీసులు ఈ విషయాన్ని వెల్లడించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. ఆ యువతి ఫోన్‌ను స్వాధీనం చేసుకుని అందులో చూశారు. మనిషి మరణించిన తర్వాత ఏం జరుగుతుంది.. విదేశాల్లో ఎలాంటి సంస్కృతి ఉంటుంది అనే విషయాల గురించి ఆ యువతి ఎక్కువగా గూగుల్‌లో సెర్చ్ చేసినట్లు పోలీసులు గుర్తించారు.

అంతేకాకుండా ఈ కేసు విచారణలో భాగంగా నాగ్‌పూర్ పోలీసులకు సంచలన విషయాలు వెల్లడి అయ్యాయి. ఆమె గతంలో చేసిన పనులు, ఆమె ప్రవర్తన గురించి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అయితే చనిపోవాలి అనే నిర్ణయం ఆ యువతి ఇప్పటికిప్పుడు తీసుకున్నది కాదని.. ఆత్మహత్య చేసుకునేందుకు ఆమె ఎంతో కాలంగా ప్లాన్లు వేసుకున్నట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా ఆ యువతి ఎక్కువగా ఆన్‌లైన్ గేమ్స్ ఆడి.. వాటికి బానిస అయినట్లు అనుమానిస్తున్నారు.

ఈ క్రమంలోనే చనిపోవాలని నిర్ణయించుకుని.. ఆన్‌లైన్‌లో ఓ కత్తిని ఆర్డర్ చేసి తెప్పించుకుందని పోలీసులు తెలిపారు. ఆన్‌లైన్‌లో ఆర్డర్ చేసుకున్న కత్తి వచ్చిన తర్వాత.. మొదట ఆ యువతి.. తన చేతిపై గాట్లు పెట్టుకుందని.. ఆ తర్వాత తన మెడను కోసుకుని చనిపోయి ఉంటుందని పోలీసులు పేర్కొంటున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన నాగ్‌పూర్ పోలీసులు.. పూర్తి స్థాయి దర్యాప్తు చేపట్టారు. ఇక తమ కన్నబిడ్డ ఇలా ఆత్మహత్య చేసుకుని చనిపోవడం చూసి.. ఆమె తల్లిదండ్రులు గుండెలవిసేలా రోదిస్తున్నారు.

# పెట్రోల్, డీజిల్ కార్లపై నిషేధం..

## సర్కార్ కీలక నిర్ణయం.. ఈవీ, సీఎన్‌జీలకే అవకాశం



న్యూస్ డెస్క్, 28 జనవరి ( క్రాంతి న్యూస్ ): దేశంలోని పలు నగరాల్లో గాలి కాలుష్యం.. ప్రమాదకరమైన స్థాయిని మించి నమోదు అవుతోంది. శీతాకాలంలో అయితే పరిస్థితి మరింత దారుణంగా ఉంటోంది. ప్రధానంగా దేశంలోని కీలక నగరాలైన ఢిల్లీ, ముంబై, బెంగళూరు, హైదరాబాద్ సహా కొన్ని నగరాల్లో గాలి కాలుష్యం తీవ్రంగా ఉండి.. నగరవాసులకు తీవ్ర అవస్థలు ఎదురవుతున్నాయి. ఈ గాలి కాలుష్యం వల్ల.. అనారోగ్య సమస్యలు, శ్వాసకోస సమస్యలు తలెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలోనే గాలి కాలుష్యాన్ని అడ్డుకునేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని చర్యలు చేపట్టినా.. ఆ స్థాయిలో ఫలితాలు కనిపించడం లేదు. ఈ క్రమంలోనే గాలి కాలుష్యాన్ని అడ్డుకునే దిశగా తాజాగా మహారాష్ట్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. ముంబైలో పెట్రోల్, డీజిల్ వాహనాలను నిషేధించే దిశగా మహారాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తోంది.

దేశ ఆర్థిక రాజధాని అయిన ముంబై నగరంలో రోజురోజుకూ పెరిగిపోతున్న కాలుష్యాన్ని కట్టడి చేసేందుకు పెట్రోల్, డీజిల్ వాహనాలను రద్దు చేయాలని అధికారంలో ఉన్న దేవేంద్ర ఫడ్నవీస్ నేతృత్వంలోని మహాయుతి కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగానే రిటైర్డ్ ఐఏఎస్ అధికారి సుధీర్ కుమార్ శ్రీవాస్తవ నేతృత్వంలో ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఇందుకోసం ఏడుగురు సభ్యులతో కూడిన కమిటీని మహారాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ముంబై నగరంలో నమోదవుతున్న గాలి కాలుష్యం గురించి అధ్యయనం చేసి 3 నెలల్లో నివేదిక సమర్పించాలని కమిటీని ఫడ్నవీస్ సర్కార్ ఆదేశాలు జారీ చేసింది. ముంబై మెట్రోపాలిటన్ రీజియన్‌లో కేవలం సీఎన్‌జీ, ఎలక్ట్రిక్ వెహికల్స్ మాత్రమే అనుమతించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ ముంబై మెట్రోపాలిటన్ రీజియన్‌లో ముంబై నగరాన్ని ఆనుకుని ఉన్న థానే, రాయ్‌గఢ్, పాల్ఘర్ జిల్లాలు కూడా ఉంటాయి.

ముంబైలో నమోదవుతున్న గాలి కాలుష్యం గురించి.. ఈనెల 9వ తేదీన బాంబే హైకోర్టులో ఒక ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. ఈ పిల్‌పై విచారణ స్వీకరించిన బాంబే హైకోర్టు.. వాహనాల ద్వారా వచ్చే ఉద్గారాలే గాలి కాలుష్యానికి ప్రధాన కారణాలు అని పేర్కొంది. అయితే గాలి కాలుష్యాన్ని తగ్గించడానికి ప్రస్తుతం తీసుకుంటున్న చర్యలు సరిపోవని పేర్కొంది. ఈ నేపథ్యంలోనే హైకోర్టు వ్యాఖ్యలకు స్పందించిన ప్రభుత్వం ముంబై నగర పరిధిలో పెట్రోల్, డీజిల్ వాహనాలను నిషేధించే సాధ్యాసాధ్యాలను అంచనా వేయడానికి ఈ నిపుణుల కమిటీని ఏర్పాటు చేసింది. కేవలం సీఎన్‌జీ, ఎలక్ట్రిక్ వాహనాలను మాత్రమే అనుమతించేలా వ్యూహాలు రచిస్తోంది.

# బంగ్లాదేశ్ సైన్యంలో తిరుగుబాటు..

## ఆర్మీ చీఫ్ పదవిపై కన్నేసిన పాక్ అనుకూల వ్యక్తి

న్యూస్ డెస్క్, 28 జనవరి ( క్రాంతి న్యూస్ ): షేక్ హసీనా సర్కార్ పడిపోయిన తర్వాత.. బంగ్లాదేశ్ పరిస్థితి దిగజారుతూ వస్తోంది. మతోన్మాదం, దాడులు, హింస, అశాంతి, అంతర్గత కలహాలతో బంగ్లాదేశ్ నిత్యం ఒక నరకంలా మారిపోతోంది. మరోవైపు.. భారత్‌కు వ్యతిరేకంగా మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం.. అనేక చర్యలు తీసుకుంటోంది. ఇక భారత్‌కు బద్ధ శత్రువులుగా ఉన్న పాకిస్తాన్, చైనాలతో బంగ్లాదేశ్ చేతులు కలుపుతోంది. మరోవైపు.. గతంలో ఎన్నడూ లేని విధంగా పాకిస్తాన్, బంగ్లాదేశ్ సంబంధాలు మెరుగవుతుండటం భారత్‌కు మరింత ఇబ్బందికర పరిస్థితిగా మారింది. మరోవైపు.. ఇప్పటివరకు బంగ్లాదేశ్ ఆర్మీ చీఫ్‌గా ఉన్న వకార్ ఉజ్ జమాన్‌ను గద్దె దింపే యత్నాలు జరుగుతున్నాయి. పాకిస్తాన్ అనుకూల వ్యక్తిగా పేరు ఉన్న లెఫ్టినెంట్ జనరల్ మహమ్మద్ ఫైజుర్ రెహ్మాన్.. ఆర్మీ చీఫ్ పదవిలోకి రావాలని భావిస్తున్నాడు.



మరోవైపు.. ఎప్పుడూ లేని విధంగా పాకిస్తాన్ నుంచి బంగ్లాదేశ్ సైనిక సాయాన్ని కోరుతోంది. ఈ మధ్య కాలంలో రెండు దేశాల మధ్య రాకపోకలు బాగా పెరిగాయి. పాక్ ఆర్మీ, ఐఎస్ఐ అధికారులు బంగ్లాదేశ్‌లో పర్యటిస్తున్నారు. అంతేకాకుండా భారత సరిహద్దు ప్రాంతాల్లో సమావేశాలు కూడా ఏర్పాటు చేసుకుంటుండడం మన దేశానికి తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఇక బంగ్లాదేశ్ ఆర్మీ అధికారులు, విద్యార్థి నాయకులు పాకిస్తాన్ పర్యటనకు వెళ్లడం.. అక్కడి ఆర్మీ అధికారులతో భేటీ అవుతుండటం.. భారత్‌కు తలనొప్పిగా మారింది.

త్వరలోనే బంగ్లాదేశ్ సైన్యంలో తిరుగుబాటు వస్తుందనే ఊహాగానాలు రోజురోజుకూ బలపడుతున్నాయి. ఆర్మీ చీఫ్ పదవి నుంచి వకార్ ఉజ్ జమాన్‌ని దించేందుకు కుట్ర జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఇస్లామిక్ భావాలు కలిగిన.. పాక్ అనుకూలుడిగా పేరు కలిగిన లెఫ్టినెంట్ జనరల్ మహమ్మద్ ఫైజుర్ రెహ్మాన్ ఈ కుట్రకు ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఇక సైన్యంలో తిరుగుబాటు కోసం అందుకు అనుకూల వాతావరణాన్ని మహమ్మద్ ఫైజుర్ రెహ్మాన్ సృష్టిస్తున్నట్లు తెలుస్తోంది. షేక్ హసీనా మద్దతుదారుడుగా పేరు ఉన్న ప్రస్తుత బంగ్లాదేశ్ ఆర్మీ చీఫ్ వకార్ ఉజ్ జమాన్‌కు ఆమెకు చుట్టరికం కూడా ఉంది.

అయితే మహమ్మద్ ఫైజుర్ రెహ్మాన్.. భారత్ పట్ల అనుకూల వైఖరి ప్రదర్శిస్తున్నాడని సైన్యంలోని ఒక వర్గం భావిస్తోంది. మరోవైపు.. బంగ్లాదేశ్ ఆర్మీలో మరో పవర్ సెంటర్‌గా ఉన్న లెఫ్టినెంట్ జనరల్ మహమ్మద్ షాహీనుల్ హక్, మేజర్ జనరల్ మహమ్మ్ద్ మోయిన్ ఖాన్ పేర్లు కూడా ప్రముఖంగా వినిపిస్తున్నాయి. గత వారం లెఫ్టినెంట్ జనరల్ మహ్మద్ ఫైజుర్ రెహ్మాన్.. రాజధాని ఢాకాకు వచ్చిన పాక్ గూఢచార సంస్థ ఐఎస్ఐ చీఫ్‌తో చర్చలు జరపడం ఈ అనుమానాలకు మరింత బలం చేకూరుస్తోంది.

ఆర్మీ చీఫ్‌ను గద్దె దించడానికి.. బంగ్లాదేశ్ సైన్యంలోని నిఘా విభాగం అయిన డీజీఎఫ్ఐ నుంచి మద్దతును తీసుకునేందుకు ఫైజుర్ రెహ్మాన్ ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆర్మీ చీఫ్‌గా ఉన్న వకార్ ఉజ్ జమాన్.. బంగ్లాదేశ్‌ను పూర్తిగా ఇస్లామిక్ శక్తులు ఆక్రమించుకోకుండా అడ్డుకుంటున్నారు. పైగా గతేడాది షేక్ హసీనా బంగ్లాదేశ్ నుంచి భారత్‌కు సురక్షితంగా వెళ్లేందుకు అతడు చర్యలు తీసుకున్నారు. బంగ్లాదేశ్ ఆర్మీలో కీలకమైన మీర్పూర్ కంటోన్మెంట్ నేషనల్ డిఫెన్స్ కాలేజ్ కమాండెంట్ లెఫ్టినెంట్ జనరల్ మొహమ్మద్ షాహీనుల్ హక్ కూడా ఆర్మీ చీఫ్ రేసులో ఉన్నారు. బంగ్లాదేశ్ ఆర్మీ 9వ డివిజన్‌కి చెందిన షేక్ హసీనా పార్టీ అవామీ లీగ్‌కి అనుకూల మేజర్ జనరల్‌గా పేరున్న ముహమ్మద్ మోయిన్ ఖాన్ ఆయనకు మద్దతు ప్రకటిస్తున్నారు.

# బడాబాబుల చీకటి బాగోతాలు

న్యూస్ డెస్క్, 28 జనవరి ( క్రాంతి న్యూస్ ): స్విట్జర్లాండ్‌లోని దావోస్ వేదికగా ఏటా జనవరిలో జరిగే ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సుకు 130 దేశాలకు చెందిన దిగ్గజ పారిశ్రామికవేత్తలు, వివిధ ప్రభుత్వాల ప్రతినిదులు హాజరవుతారు. భవిష్యత్తు అవకాశాలు, పెట్టుబడులు, అభివృద్ధి జరిగే వివిధ రంగాలపై చర్చలు జరుపుతారు. అయితే ఇదంతా నాణేనికి ఓవైపు.. కానీ, మరోవైపు సదస్సుకు హాజరైన పారిశ్రామికవేత్తలు శృంగార కోసం పరితపించిపోయి.. కోట్లు ఖర్చు చేశారట.




యూకేకు చెందిన ప్రముఖ పత్రిక డెయిలీ మెయిల్ దీనిపై సంచలన నివేదిక వెలువరించింది. దావోస్ ఆర్థిక సదస్సు సందర్భంగా ఎస్కార్ట్ ఏజెన్సీలకు డిమాండ్ భారీగా పెరిగిందని అందులో పేర్కొంది.

ఎస్కార్ట్‌లు, శృంగార పార్టీల కోసం పలువురు దిగ్గజ పారిశ్రామికవేత్తలు పెద్ద మొత్తంలో ఖర్చుచేసినట్టు తెలిపింది. స్విట్జర్లాండ్‌లో వేశ్య వృత్తి చట్టబద్ధం. వీరిని ప్రత్యేకమైన ఏజెన్సీలు, ఆన్‌లైన్ ద్వారా బుక్ చేసుకోవచ్చు. ఇటువంటి సర్వీసుల అందించే కంపెనీలు కూడా ఉంటాయి. వివిధ రకాల సర్వీసులను ఇవి అందజేస్తుంటాయి. శృంగార పార్టీలతో పాటు ఆసక్తి ఉన్నవారికి ట్రాన్స్ జెండర్లను కూడా సరఫరా చేస్తారు.

కానీ, పారిశ్రామికవేత్తలతో గడిపిన వారు మాత్రం వివరాలను బహిర్గతం చేయరాదనే ఒప్పందం చేసుకుంటారు. ఇందుకోసం వారికి పెద్ద మొత్తంలో నగదు ముట్టజెబుతారు. ఒక్కో బుకింగ్‌కు 6000 పౌండ్లు (రూ. 6.5 లక్షలు) కూడా చెల్లించేవారు ఉంటారంటే అతిశయోక్తి కాదు. ఈ ఈవెంట్‌ల సగటు బుకింగ్ వ్యవధి దాదాపు 4 గంటలు మాత్రమే ఉంటుంది. ఈ ఏడాది ఆర్థిక సదస్సు జరిగిన మొదటి మూడు రోజుల్లో కేవలం ఒక్క వెబ్‌సైట్ నుంచే 270,000 పౌండ్లు (అంటే భారత కరెన్సీలో రూ2.9 కోట్లు) మేర శృంగార సర్వీసులను బుక్ చేసుకున్నట్టు డెయిలీ మెయిల్ నివేదిక తెలిపింది. వివిధ ప్రొవైడర్లలో మొత్తం బుకింగ్‌లు మన కరెన్సీలో రూ. 10 కోట్లు ఉంటుందని అంచనా.

ఇక, శృంగార పార్టీలలో ఆర్గీస్ అనేది ప్రత్యేకం. ఒకేసారి పెద్ద సంఖ్యలో మహిళలను బుక్ చేసుకుని విచ్చలవిడిగా నచ్చినవారితో ఎంజాయ్ చేస్తారు. ఇలాంటి పార్టీలకు వేశ్యలను అందించే టిట్‌ఫర్‌ట్యాట్ అనే కంపెనీ యజమాని డెయిలీ మెయిల్‌తో మాట్లాడుతూ.... మూడు రోజుల్లోనే 90 మంది కస్టమర్ల తమ యాప్ నుంచి 300 ఎస్కార్ట్‌లను బుక్ చేసుకున్నారని తెలిపారు. వీరిలో ట్రాన్స్ జండర్లు కూడా ఉన్నారని చెప్పారు. గతేడాది కేవలం 170 మంది మాత్రమే బుక్ చేసుకుంటే.. ఈ ఏడాది గణనీయంగా పెరిగిందని అన్నారు.

ఎస్కార్ట్ అవంత్‌గ్రేడ్ అనే కంపెనీ అధికార ప్రతినిధి సుసాన్ మాట్లాడుతూ.. 'ఈ పార్టీలో తరుచుగా కోరుకునేది అనల్ సెక్స్ ఒకటి. ఈ రకమైన వ్యక్తులు తమను తాము అంటరానివారిగా భావిస్తారు.. వాస్తవికంగా వారు అలాగే ఉంటారు. ఎస్కార్ట్ మహిళలపై శారీరక దాడులు జరుగుతుంటాయి' అని చెప్పారు. తమ తమ వ్యాపారాల్లో పగలు తీరికలేకుండా ఉండే పారిశ్రామికవేత్తలు రాత్రి అయ్యే సరికి అంత విలాస పురుషులుగా మారిపోతారని అంటున్నారు. అయితే, అందరూ అలాగే ఉండకపోవచ్చని చెబుతున్నారు. ఏదిఏమైనప్పటికీ దావోస్ ఆర్థిక సదస్సు సందర్భంగా శృంగార పార్టీల గురించి ప్రపంచం అంతా చర్చించుకుంటోంది.

# 26 నిమిషాల కునుకు చాలట!




హెల్త్ న్యూస్: రాత్రి నిద్ర సరిపోలేదు, చిన్న కునుకేస్తే తలభారం తగ్గుతుంది అని అప్పుడప్పుడూ అనుకుంటాం. ఈ ఆలోచన మంచిదే. అయితే ఆ లోటును పూడ్చడానికి గంటలతరబడి నిద్రపోనక్కర్లేదు. 26 నిమిషాల కునుకు సరిపోతుందంటోంది నాసా అమెస్ రిసెర్చ్ సెంటర్.

నిద్ర సరిపోనప్పుడు పగటివేళ కాసేపు నడుము వాల్చాలనుకుంటాం. దీనివల్ల ఉత్సాహం పెరగడం కాదుకదా, ఉన్న శక్తి కూడా తగ్గినట్లు అనిపిస్తుంది. బద్ధకమూ తీరదు. దీనికి బదులుగా 20-30 నిమిషాల పవరా న్యాప్ చాలంటున్నారు పరిశోధకులు. ఇది మన మెదడు చురుకుదనాన్ని పెంచుతుందనీ చెబుతున్నారు. నిద్రలేమి వల్ల కలిగే అలసటా దూరమవుతుందట. మనం నిద్రపోయేటప్పుడు స్లీప్ సైకిల్స్ దశలవారీగా సాగుతాయి. ఒక్కొక్క సైకిల్ 90 నుంచి 120 నిమిషాల వరకూ కొనసాగుతుంది. సాధారణంగా నిద్రలోకి జారిన తర్వాత, క్రమేణా గాఢనిద్ర దశలోకి ప్రవేశిస్తాం. అయితే రెప్పలు మూతబడుతోన్న వెంటనే 20-30 నిమిషాలు కునుకు తీస్తే సరిపోతుంది. అలా నిద్రలోకి వెళ్లేముందే మనం 15, 20, 26... ఇలా ఇంత టైమ్ అని అనుకుంటే అదే సమయానికి మెలకువ వచ్చేస్తుంది. ఈ నిద్ర రోజంతా ఉత్సాహంగా, ఉల్లాసంగా ఉండేలా చేస్తుందని అధ్యయనం చెబుతోంది.

కునుకు తీస్తేనే మెదడు రిఫ్రెష్ అవుతుందనిపిస్తోంటే మన శరీరం విశ్రాంతిని కోరుకుంటుందని తెలుసుకోవాలి. నిద్రలేమి సమస్యను గుర్తించాలి. పరిష్కారంగా 26 నిమిషాల కునుకు మంత్రం పఠించడానికి ప్రయత్నించాలి. అయితే ఈ న్యాప్ సమయం మధ్యాహ్నం 1-3 గంటల మధ్య మాత్రమే మంచిదంటున్నారు నిపుణులు. మన శరీరం విధులు నిర్వహించడానికి పనిచేసే సర్కాడియన్ లయలు ఈ సమయంలో తగ్గుతాయి. ఈ టైమ్లో తీసే కునుకు శక్తిస్థాయిలను పెంచుతుంది.

నిద్ర బాగా పట్టాలంటే.. దానికి తగ్గట్లుగా గది వాతావరణాన్ని మార్చుకోవాలి. రూమ్ చీకటిగా లేదా చిన్నల్యాంప్ వెలుతురు మాత్రమే ఉండేలా చూసుకోవాలి. చల్లని, నిశ్శబ్దమైన వాతావరణం మనల్ని త్వరగా స్లీప్ మోడ్లోకి మార్చగలదు. అలా ఓ చిన్న కునుకుకు సమయాన్ని కేటాయిస్తే, పనితీరును మెరుగుపరుచుకోవడమే కాదు, మరింత ఎక్కువ సేపు నిద్రలేకుండా పనిచేయగలిగే సామర్థ్యాన్నీ పెంచుకోవచ్చు.

# వీటితో సంతాన సమస్యలకు చెక్..!



హెల్త్ న్యూస్: జీవనశైలిలో మార్పుల వల్ల సంతానోత్పత్తి సమస్యలతో సతమతమయ్యేవారి సంఖ్య పెరుగుతోంది. దీనికోసం ఎన్ని మందులు వాడినా ఉపయోగం లేదంటూ నిరాశపడే వాళ్లే ఎక్కువ. అలాంటివారు మందులతోపాటూ ఆహారంలో కొన్ని మార్పులు చేసుకుంటే మంచిఫలితాలు వస్తాయంటున్నారు నిపుణులు...


బెర్రీస్... యాంటీ ఆక్సిడెంట్లు, సి విటమిన్, ఫోలిక్ యాసిడ్స్ వీటిల్లో ఎక్కువగా ఉంటాయి. ఇవి శరీరంలో ఉండే ఫ్రీరాడికల్స్ను తొలగిస్తాయి. అంతేకాదు, బెర్రీస్లో ఉండే యాంటీ ఇన్ఫ్లమేటరీ, ఫైటోన్యూట్రియెంట్ గుణాలు స్త్రీ, పురుషుల్లో సంతాన సామర్థ్యాన్ని పెంచడానికీ తోడ్పడతాయట.

టొమాటో... వీటిల్లో ఎ, సి విటమిన్లతోపాటూ లైకపీన్లూ అధికం. ఇవి రోగ నిరోధకశక్తిని పెంచి, కణాల వృద్ధికి సహాయపడతాయి. గర్భధారణ సమయంలో ఎదురయ్యే ఆక్సిడేటివ్ స్ట్రెస్, ఎండోమెట్రియోసిస్ సమస్యలకు ఇవి మంచి పరిష్కారం.

చేపలు... గర్భధారణకు ప్రయత్నిస్తున్న దంపతుల్ని ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు ఎక్కువగా ఉండే చేపల్ని తినాల్సిందిగా వైద్యులు సూచిస్తుంటారు. ట్యూనా, సాల్మన్ చేపలు ఇందుకు మంచి ఎంపిక. వీటిల్లో ఉండే ప్రొటీన్లు, డీహెచ్ఎ న్యూట్రియంట్లు సంతానసామర్థ్యాన్ని పెంచుతాయి.

రాత్రుళ్లు పిల్లలకు చలివేయకూడదని తల్లులు ఎన్నో ప్రయత్నాలు చేస్తుంటారు. నిద్రను మానుకొని మరీ వాళ్లకు దుప్పటి కప్పుతుంటారు. కానీ అలా చేయాల్సిన అవసరం లేదట. ఎందుకంటే పిల్లల్లో బ్రౌన్ఫ్యాట్ పెద్దలకంటే ఎక్కువ. అది సహజంగా వేడిని ఉత్పత్తి చేస్తుంది. చలివేయకుండా కాపాడుతుంది. ఈ మెకానిజం వల్లే వేడిగా అనిపించిన ప్రతిసారీ బ్లాంకెట్ని పక్కకు తోసేస్తుంటారు.

# పార్కిన్సన్స్కు వినూత్న చికిత్స!



హెల్త్ న్యూస్: చేతులు, వేళ్లు, తల అదేపనిగా వణకటంతో వేధించే పార్కిన్సన్స్ జబ్బు క్రమంగా ముదురుతూ వస్తుంటుంది. దీనికి మూలం మెదడులో డొపమిన్ ను విడుదల చేసే కణాలు క్షీణించటం. సమస్య తీవ్రమైతే కదలికలు, నడక నెమ్మదించటం, శరీరం తూలటం వంటివీ తలెత్తుతాయి.

చేతులు, వేళ్లు, తల అదేపనిగా వణకటంతో వేధించే పార్కిన్సన్స్ జబ్బు క్రమంగా ముదురుతూ వస్తుంటుంది. దీనికి మూలం మెదడులో డొపమిన్ను విడుదల చేసే కణాలు క్షీణించటం. సమస్య తీవ్రమైతే కదలికలు, నడక నెమ్మదించటం, శరీరం తూలటం వంటివీ తలెత్తుతాయి. ఫలితంగా కింద పడిపోయే ముప్పు పెరుగుతుంది. ప్రస్తుతం పార్కిన్సన్స్కు డొపమిన్ ఆధారిత మందులతో చికిత్స చేస్తున్నారు. ఇవి తొలిదశలో బాగానే పనిచేస్తాయి గానీ కొన్ని తీవ్ర దుష్ప్రభావాలకూ దారితీయొచ్చు. రోజురోజుకీ వృద్ధుల సంఖ్య పెరుగుతున్న తరుణంలో సత్వరం కొత్త చికిత్సల రూపకల్పన అత్యావశ్యకమైంది. మెదడులో క్షీణించిన డొపమిన్ కణాలను మార్పిడి చేయటం ఒక మార్గం. అయితే ఈ కణాలు మెదడు సంధాన వ్యవస్థలో సరిగ్గా కుదురుకునేలా చేయటమే పెద్ద సవాల్. ప్రస్తుతాని కిది పూర్తిగా ఉపయోగ పడటం లేదు. దీన్ని దృష్టిలో పెట్టుకునే కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయ పరిశోధకులు మెదడు కణాల సముచ్ఛయాల (ఆర్గనాయిడ్స్) సాయంతో వినూత్న మార్గాన్ని రూపొందిస్తున్నారు. వీటిని పార్కిన్సన్స్కు గురైనవారి మెదడులో సరైన భాగంలో ప్రవేశపెట్టటం దీనిలోని కీలకాంశం. ఇవి అధునాతన పదార్థాలు, విద్యుత్ ప్రేరణలతో కొత్త కణాలు అనుసంధానం కావటానికి, దెబ్బతిన్న సమాచార మార్గాలు పునర్ని ర్మాణం కావటానికీ తోడ్పడతాయి. ప్రస్తుతం జంతువుల మీద ప్రయోగాలు నిర్వ హిస్తున్నారు. ఇవి విజయవంతమైతే పార్కిన్సన్స్కు కొత్త చికిత్స అందుబాటులోకి రాగలదు. మెదడు పనితీరును మామూలు స్థితికి తీసుకొచ్చే చికిత్సల రూపకల్పనే తమ లక్ష్యమని పరిశోధకులు చెబుతున్నారు.

# క్రీడలు



## బిగ్‌బాష్ లీగ్ విజేత హొబర్ట్ హరికేన్స్

స్పోర్ట్స్ న్యూస్: ఆస్ట్రేలియాలో జరిగే బిగ్‌బాష్ లీగ్ (బీబీఎల్) 2024-25 సీజన్ ట్రోఫీని హొబర్ట్ హరికేన్స్ సొంతం చేసుకుంది. సోమవారం జరిగిన ఫైనల్‌లో ఆ జట్టు సిడ్నీ థండర్స్‌ను 7 వికెట్ల తేడాతో ఓడించింది. హొబర్ట్‌కు బీబీఎల్‌లో ఇదే తొలి టైటిల్ కావడం విశేషం. మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన సిడ్నీ.. 20 ఓవర్లకు 182/7 స్కోరు చేసింది. ఛేదనను హొబర్ట్ 14.1 ఓవర్లలోనే పూర్తిచేసింది. ఓపెనర్ మిచెల్




ఒవెన్ (42 బంతుల్లో 108, 6 ఫోర్లు, 11 సిక్సర్లు) వీరవిధ్వంసంతో ఆ జట్టు ఘనవిజయాన్ని అందుకుంది.

## మాకొద్దు ఈ ప్రైజ్‌మనీ

స్పోర్ట్స్ న్యూస్: అరంగేట్రం ఖో ఖో ప్రపంచకప్ గెలిచిన జట్టులో సభ్యులైన తమ రాష్ట్ర ప్లేయర్లకు ఇచ్చిన ప్రైజ్‌మనీపై కర్నాటక కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్నది. ఇటీవలే ముగిసిన ఖో ఖో వరల్డ్‌కప్ టైటిల్ సాధించిన భారత జట్లలో సభ్యులైన ఎమ్‌కే గౌతమ్, చైత్రకు సీఎం సిద్దరామయ్య 5 లక్షల చొప్పున నగదు ప్రోత్సాహకం ప్రకటించారు.



దీనిపై అటు ప్లేయర్లతో పాటు ప్రతిపక్ష పార్టీలు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డాయి. ఇదే ప్రపంచకప్ గెలిచిన జట్టులో సభ్యులైన తమ ప్లేయర్లకు మహారాష్ట్ర ప్రభుత్వం 2.25కోట్ల ప్రైజ్‌మనీతో పాటు ప్రభుత్వ ఉద్యోగం ఇస్తున్నట్లు ప్రకటించింది. అలాంటిది కర్నాటక ప్రభుత్వం తమకు ఏదో ముష్టి వేసినట్లు 5లక్షలు ఇచ్చి అవమాన పరిచిందని ప్లేయర్లు వాపోయారు. మహారాష్ట్ర ప్రభుత్వం అంత ఇవ్వకపోయినా కనీసం గుర్తింపు అయినా ఇవ్వాలని ప్లేయర్లు విజ్ఞప్తి చేస్తున్నారు. మీరిచ్చిన ప్రైజ్‌మనీ తమకు వద్దని వారు సున్నితంగా తిరస్కరించారు. దీనిపై అటు ప్రతిపక్షాలు కూడా ప్రభుత్వ తీరుపై విరుచుకుపడ్డాయి. ఇచ్చినప్పుడు తీసుకోవడం బెటర్ లేకపోతే ఇవి కూడా మళ్లీ దొరకవంటూ సెటైర్లు వేస్తున్నారు.

## u19 మహిళల వరల్డ్ కప్..

## స్కాట్లాండ్ పై త్రిష రికార్డు

స్పోర్ట్స్ న్యూస్: అండర్-19 మహిళల వరల్డ్ కప్లో స్కాట్లాండ్ భారత్ తలపడుతోంది. ఈ మ్యాచ్లో తెలుగు యువ క్రికెటర్ గొంగడి త్రిష (110*: 59 బంతుల్లో 13 ఫోర్లు, 4 సిక్సు) రికార్డు సెంచరీ బాదింది. కేవలం 53 బంతుల్లోనే శతకం చేసింది. దీంతో



అండర్-19 టీ20ల్లో తొలి సెంచరీ నమోదు చేసిన బ్యాటర్గా రికార్డు సృష్టించింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో వికెట్ నష్టానికి 208 పరుగులు చేసింది. గొంగడి త్రిష సెంచరీ సాధించగా.. ఓపెనర్ కమలిని(51) హాఫ్ సెంచరీ చేసింది. సానికా చల్కే (29*) కూడా విలువైన ఇన్నింగ్స్ ఆడింది.

తొలి వికెట్కు అద్భుత భాగస్వామ్యం

ఈ టోర్నీలో ప్రతి మ్యాచ్లోనూ త్రిష నాణ్యమైన ఆటతీరుతో అభిమానులను అలరిస్తోంది. ఇప్పటికే సెమీస్కు చేరుకున్న భారత్.. సూపర్ సిక్స్లో తన చివరి మ్యాచ్లోనూ భారీ స్కోరు చేసింది. ఇది కూడా అండర్ 19 టీ20ల్లో రికార్డే. ఓపెనర్లు త్రిష - కమలిని కలిసి తొలి వికెట్కు 147 పరుగులు జోడించారు. హాఫ్ సెంచరీ తర్వాత కమలిని ఔటైనా.. భారత ఇన్నింగ్స్ మాత్రం ఆగలేదు. సానికాతో కలిసి చివరి వరకూ క్రీజ్లో ఉన్న త్రిష రెండో వికెట్కు 61 పరుగుల భాగస్వామ్యం నిర్మించింది. ఈ క్రమంలో అండర్ 19 వరల్డ్ కప్లో సెంచరీ చేసిన తొలి బ్యాటర్గా ఘనత సాధించింది.

# విఫలమైన భారత బ్యాటర్లు...

# 3వ టీ20లో ఇంగ్లాండ్ విజయం

స్పోర్ట్స్ న్యూస్: భారత్‌తో జరుగుతున్న టీ20 సిరీస్‌లో ఇంగ్లాండ్ బోణీ కొట్టింది. తొలి రెండు టీ20 మ్యాచ్‌లో ఓడిపోయిన పర్యాటక జట్టు.. మూడో టెస్టులో బౌలర్లు రాణించడంతో గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్.. నిర్ణీత 20 ఓవర్లలో 171/9 పరుగులు చేసింది. అనంతరం భారత్‌ను.. 145/9 పరుగులకే పరిమితం చేసింది. 26 పరుగులతో విజయం సాధించింది. దీంతో మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భారత్ ప్రస్తుతం 2-1తో ఆధిక్యంలో ఉంది. ఇండియన్ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు. 4 ఓవర్లు వేసి 24 పరుగులు ఇచ్చి 5 వికెట్లు తీశాడు వరుణ్.

రాజ్‌కోట్ వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లాండ్ ఓ దశలో 8.5 ఓవర్లలో 83/1తో నిలిచింది. కానీ అనూహ్యంగా తడబడి.. 127/8తో కష్టాల్లో పడింది. ఈ సమయంలో జట్టును లివింగ్ స్టోన్ ఆదుకున్నాడు. మెరుపు బ్యాటింగ్‌తో జట్టుకు మెరుగైన స్కోరు అందించాడు. అతడు 24 బంతుల్లో 43 రన్స్ చేయడంతో ఇంగ్లాండ్ స్కోరు 170 పరుగుల మార్కును దాటింది. చివరకు ఆ జట్టు నిర్ణీత ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 171 పరుగులు చేసింది.

భారత బౌలర్లలో వరుణ్ చక్రవర్తి 5 వికెట్లు తీశాడు. మిగతా బౌలర్లలో హార్దిక్ పాండ్యా 2, రవి బిష్ణోయ్, అక్షర్ పటేల్‌లు ఒక్కో




వికెట్ పడగొట్టారు. ఈ మ్యాచ్‌లో 3 ఓవర్లు వేసిన మహమ్మద్ షమీ.. 25 పరుగులు ఇచ్చి ఒక్క వికెట్ తీయలేకపోయాడు.

అనంతరం 172 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు.. ఆదిలోనే షాక్ తగిలింది. సంజూ శాంసన్ (3) ఇన్నింగ్స్ మూడో ఓవర్‌లోనే ఔట్ అయ్యాడు. ఆ తర్వాత అభిషేక్ శర్మ (24) కూడా వెనుదిరిగాడు. గత కొన్ని రోజులుగా పేలవ ప్రదర్శన చేస్తున్న కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్.. ఈ మ్యాచ్‌లోనూ నిరాశపరిచాడు. 14 పరుగులు చేసి ఔట్ అయ్యాడు. గత మ్యాచ్ హీరో తిలక్ వర్మ (18) ఈసారి మెరుపులు మెరిపించలేకపోయాడు. హార్దిక్ పాండ్యా (35 బంతుల్లో 40 రన్స్), వాషింగ్టన్ సుందర్ (15 బంతుల్లో 6 రన్స్), అక్షర్ పటేల్ (16 బంతుల్లో 15 రన్స్) వేగంగా పరుగులు రాబట్టలేకపోయారు. దీంతో భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 145/9కే పరిమితమైంది.

ఈ ఫలితంతో ఈ సిరీస్‌లో భారత్ తొలి ఓటమిని చవిచూసింది. దీంతో మూడు మ్యాచ్‌లు ముగిసే సరికి సిరీస్‌లో టీమిండియా 2-1తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. నాలుగో టీ20 మ్యాచ్.. జనవరి 31న పుణె వేదికగా జరగనుంది.

# తారక్, హృతిక్ రోషన్ వార్ 2లో మహేశ్ బాబు..

## క్రేజీ టాక్‌లో నిజమెంత..?




మూవీ డెస్క్, 28 జనవరి ( క్రాంతి న్యూస్ ): గ్లోబల్ స్టార్ జూనియర్ ఎన్టీఆర్, బాలీవుడ్ స్టార్ యాక్టర్ హృతిక్ రోషన్ కాంబోలో వస్తోన్న ప్రాజెక్ట్ వార్ 2. అయాన్ ముఖర్జీ డైరెక్షన్‌లో స్పై జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ మూవీలో బాలీవుడ్ భామ కియారా అద్వానీ ఫీమేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. షూటింగ్ దశలో ఉన్న ఈ మూవీ గురించి ఆసక్తికర వార్త రౌండప్ చేస్తోంది. మూవీ లవర్స్, అభిమానులకు థ్రిల్లింగ్ ట్విస్ట్ ఇచ్చేలా టాలీవుడ్ స్టార్ యాక్టర్ మహేశ్ బాబు కూడా ఈ సినిమాలో భాగం కాబోతున్నాడన్న వార్త ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. అయితే ఇందులో మహేశ్ బాబు నటించడం లేదని, వార్ 2 తెలుగు వెర్షన్‌కు వాయిస్ అందించబోతున్నాడని బీటౌన్ సర్కిల్ టాక్.

అంతేకాదు హిందీ వెర్షన్‌కు రణ్‌బీర్ కపూర్ వాయిస్ అందించబోతున్నాడట. దీనిపై అధికారిక ప్రకటన రావడమే తరువాయి అని తెలుస్తోంది. ఒకవేళ ఇదే నిజమైతే వార్ 2 జూనియర్ ఎన్టీఆర్-మహేశ్ బాబు కాంబోలో రాబోతున్న రెండో సినిమా కానుంది. మహేశ్ బాబు ఇప్పటికే తారక్ నటించిన బాద్ షా సినిమాకు వాయిస్ ఓవర్ అందించాడని తెలిసిందే.

ఇప్పటికే మేకర్స్ షేర్ చేసిన వార్ 2 గ్లింప్స్ నెట్టింట వైరల్ అవుతూ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. ఈ మూవీని 2025 ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. వార్ 2 ‌ౌ=ఖీ రాజూఎ ఖఅఅజవతీంవ లో ఏక్తా టైగర్, టైగర్ జిందా హై, వార్, పఠాన్, టైగర్ 3 సినిమాల తర్వాత వస్తున్న ఆరో సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి.

# కొన్ని సార్లు బాధపెడుతుంది..



## గేమ్ ఛేంజర్‌పై అంజలి కామెంట్స్ వైరల్

మూవీ డెస్క్, 28 జనవరి ( క్రాంతి న్యూస్ ): గ్లోబల్ స్టార్ రాంచరణ్ టైటిల్ రోల్‌లో నటించిన ప్రాజెక్ట్ గేమ్‌ఛేంజర్. శంకర్ దర్శకత్వంలో భారీ అంచనాల మధ్య జనవరి 10న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో ప్రేక్షకుల అంచనాలు అందుకోలేకపోయింది.

పలు ప్రాంతాల్లో మిక్స్‌డ్ టాక్ తెచ్చుకుంది. ఈ చిత్రంలో బాలీవుడ్ భామ కియారా అద్వానీ, రాజోలు భామ అంజలి ఫీ మేల్ లీడ్ రోల్స్ పోషించారు. అంజలి నటించిన పార్వతి పాత్రకు మంచి స్పందన వచ్చింది. కాగా అంజలి వన్ ఆఫ్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించిన మద గజ రాజా జనవరి 31న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ప్రమోషనల్ ఈవెంట్‌లో గేమ్ ఛేంజర్ ఫలితంపై అంజలిని రిపోర్టర్లు పలు ప్రశ్నలు అడిగారు.

ఓ నటిగా నా బాధ్యతను నిర్వర్తించా. ఈ పాత్ర కోసం నేను 200 శాతం పనిచేశాను. సినిమా రన్ అయ్యేందుకు ప్రమోషన్స్ చేస్తూ జనాల దగ్గరకెళ్తాం. ఈ సినిమాను నేను చాలా నమ్మాను. గేమ్ ఛేంజర్ విషయంలో నేను సంతోషంగానే ఉన్నా. ఎందుకంటే ఈ సినిమా చూసిన జనరల్ ఆడియెన్స్ ఎవరూ బాగాలేదని చెప్పలేదు. ఒక మంచి సినిమా చూశామని చెప్పారంది అంజలి.

సినిమా బాగుండటం వేరు.. మంచి సినిమా వేరు. గేమ్ ఛేంజర్ మంచి సినిమా. మీరు చాలా బాగా యాక్ట్ చేశారని నాకు చెప్పారు. అది చాలు నాకు .. కానీ కొన్ని సార్లు ఇలా జరుగడం బాధపెడుతుందంటూ చెప్పుకొచ్చింది అంజలి. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.

# తొలిసారి

## సీనియర్ హీరోతో..



మూవీడెస్క్ 28 జనవరి ( క్రాంతి న్యూస్ ):

సోషల్ మీడియాలో ఎప్పటికపుడు కొత్త కొత్తగా ట్రెండీ లుక్‌లో మెరిసిపోతూ అభిమానులు, ఫాలోవర్లకు నిద్రపట్టకుండా చేస్తుంది మలబారు సోయగం మాళవిక మోహనన్ . ఈ బ్యూటీ ప్రస్తుతం గ్లోబల్ స్టార్ యాక్టర్ ప్రభాస్‌తో కలిసి రాజాసాబ్ సినిమాలో నటిస్తుందని తెలిసిందే. తొలిసారి తెలుగులో నటిస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగానే నెలకొన్నాయి.

తాజాగా ఈ భామకు సంబంధించిన ఆసక్తికర వార్త ఒకటి నెట్టింటిని షేక్ చేస్తోంది. ఈ బ్యూటీ కెరీర్‌లో తొలిసారి ఓ సీనియర్ హీరోతో రొమాన్స్ చేసేందుకు రెడీ అయింది. మాళవిక మోహనన్ మాలీవుడ్ స్టార్ యాక్టర్ మోహన్‌లాల్ హృదయపూర్వంలో హీరోయిన్‌గా ఫైనల్ అయిందని ఇండస్ట్రీ సర్కిల్ సమాచారం. మాళవిక మోహనన్ ఓ సీనియర్ హీరోతో రొమాన్స్ చేయడం ఇదే తొలిసారి కావడంతో సినిమాపై అంచనాలు భారీగానే ఉన్నాయి.

ఫ్యామిలీ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ చిత్రాన్ని సత్యన్ అంథిక్కడ్ డైరెక్ట్ చేస్తున్నాడు. ఈ మూవీలో సంగీత, సిద్దిఖీ, సంగీత్ ప్రతాప్, నిషాన్, లలు అలెక్స్, జనార్ధనన్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం ఫిబ్రవరి 10 నుంచి సెట్స్‌పైకి వెళ్లనుంది.

# విశ్వంభర

## కొత్త అప్‌డేట్ ఏంటో తెలుసా?

మూవీడెస్క్ 28 జనవరి ( క్రాంతి న్యూస్ ): టాలీవుడ్ స్టార్ యాక్టర్ చిరంజీవి బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. వీటిలో ఒకటి విశ్వంభర . బింబిసార ఫేం వశిష్ఠ మల్లిడి దర్శకత్వం వహిస్తున్నాడు. సోషియో ఫాంటసీ నేపథ్యంలో వస్తోన్న ఈ చిత్రంలో త్రిష ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. అమిగోస్ ఫేం ఆషికా రంగనాథ్, రమ్య పసుపులేటి, సురభి, ఈషా చావ్లా, ఆశ్రిత వేముగంటి నందూరి ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు.తాజాగా డైరెక్టర్ వశిష్ఠ చిరంజీవి, ఎంఎం కీరవాణికి ధన్యవాదాలు తెలుపుతూ వారితో దిగిన ఫొటోను షేర్ చేశాడు. మ్యూజిక్ సిట్టింగ్స్ గురించి తెలియజేస్తూ.. ప్రేక్షకుల కోసం మీరు, కీరవాణి రెడీ చేసిన రషెస్ కోసం ఎదురుచూస్తున్నట్టు తన ఎక్జయిట్‌మెంట్‌ను తెలియజేశాడు. ఈ ఫొటో నెట్టింట వైరల్ అవుతోంది. మే 9న ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నట్టు వార్తలు వస్తుండగా.. మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.ఈ చిత్రాన్ని యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై వంశీ, ప్రమోద్ విక్రమ్ తెరకెక్కిస్తుండగా.. ఆర్‌ఆర్‌ఆర్ ఫేం లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, సంగీతం అందిస్తున్నారు. విశ్వంభర టైటిల్ లుక్, కాన్సెప్ట్ వీడియో మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతూ సినిమాపై సూపర్ బజ్ క్రియేట్ చేస్తున్నాయి. విశ్వంభర వీఎఫ్ఎక్స్ పార్ట్ ప్రేక్షకుల అంచనాలకు ఏ మాత్రం తగ్గకుండా ఉండబోతుందట.



Printed, Published and owned by ----------------------, Printed at ----------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com